




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 273 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం ఆదివారం 9 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 273 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM SUN 9 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## వివేకా హత్య వెనుక కచ్చితంగా పెద్ద కుట్ర ఉంది:

### రాష్ట్రపతికి లేఖ రాసిన సునీత



- వివేకా హత్య కేసులో న్యాయం కోసం రాష్ట్రపతికి కుమార్తె సునీత లేఖ
- ఏడేళ్లు దాటినా పూర్తిస్థాయి న్యాయం జరగలేదని ఆవేదన
- హత్య వెనుక భారీ కుట్ర, మనీ ట్రయల్‌పై సమగ్ర విచారణకు విజ్ఞప్తి
- హత్య వార్త జగన్‌కు ముందుగా ఎలా తెలిసిందో తేల్చాలని అభ్యర్థన
- ప్రధాని, ఏపీ, తెలంగాణ సీఎంలకు కూడా లేఖ ప్రతులు


- మిగతా 2లో


## అమరావతి పనుల్లో అవినీతి?

### సీపీఐ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు

- అమరావతిలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్న నారాయణ
- ఐకానిక్ టవర్లు, సచివాలయ నిర్మాణం జోరుగా సాగుతోందని వ్యాఖ్య
- అవినీతి పునాదులు బలపడుతున్నాయని నారాయణ ఆందోళన
- రాజధాని నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిమాండ్
- గత పదేళ్లలో రాజధానికి తీవ్ర నష్టం జరిగిందని వ్యాఖ్య

- మిగతా 2లో





## ప్రపంచం ఎలా మారుతుందో చెప్పలేం.. కానీ, గెలవాలంటే..!

### యువతకు మోదీ కీలక సందేశం

- ఎప్పటికప్పుడు నేర్చుకునేవారే విజయం సాధిస్తారన్న మోదీ
- టెక్నాలజీతో ఉద్యోగాలు, పరిశ్రమలు మారుతున్నాయని వ్యాఖ్య
- యువత నిర్ణయాలు 'వికసిత్ భారత్'పై ప్రభావం చూపుతాయని వెల్లడి
- వచ్చే 30-35 ఏళ్లు యువతకు కీలకమని హితవు
- పరిశోధన, కొత్త ఆలోచనల్లో అవకాశాలు పెరుగుతున్నాయని వెల్ల

- మిగతా 2లో



## కూటమి ప్రభుత్వానికి మద్దతుగా కర్నూలులో డీఎస్సీ విజేతల భారీ ర్యాలీ

- మెగా డీఎస్సీ 2025కి మద్దతుగా టీచర్ల భారీ ర్యాలీ
- కర్నూలులో 'ఆత్మగౌరవ ర్యాలీ' నిర్వహించిన నూతన ఉపాధ్యాయులు
- తమ నియామకాలపై దుష్ప్రచారాన్ని ఖండించిన ఉపాధ్యాయ సంఘాలు
- ప్రతిభతోనే ఉద్యోగాలు సాధించామని, లంచాలు ఇవ్వలేదని స్పష్టీకరణ
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రదర్శన

పెన్ పవర్ డెస్క్:మెగా డీఎస్సీ 2025 నియామకాలపై వైసీపీ వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, తమ ఆత్మగౌరవాన్ని చాటుకునేందుకు నూతన ఉపాధ్యాయులు రోడ్డెక్కారు. కర్నూలు నగరంలో శనివారం 'ఆత్మగౌరవ ర్యాలీ' పేరుతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కర్నూలు నగరంలోని చారిత్రాత్మక కొండారెడ్డి బురుజు వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, జిల్లా పరిషత్ కార్యాలయం వరకు కొనసాగింది. ఉపాధ్యాయుల హక్కులు, పారదర్శక నియామకాలకు మద్దతుగా

- మిగతా 2లో

# ఇంటింటా జాతీయ జెండా..

## దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యానికి సీఎం చంద్రబాబు పిలుపు

- ఏపీలో 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్' కార్యక్రమానికి శ్రీకారం
- ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని పిలుపు
- 2047 నాటికి స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాధనే లక్ష్యం
- ప్రజలు లబ్ధిదారులుగా కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్న సీఎం
- యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ దీన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని ఆదేశం



పెన్ పవర్ డెస్క్:దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌లో 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్' అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకా రం చుట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారు లను ఆదేశించారు. 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి పౌరుడూ తన వంతు పాత్ర పోషించేలా ఈ కార్యక్ర మాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని ఆయన దిశానిర్దేశం చేశారు. శనివారం అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమ రూపకల్పనపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సిద్ధించి 80వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, దేశ నిర్మాణ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించాలని సూచించారు. "ఆగస్టు 15 నుంచి 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్' కార్యక్రమాన్ని ప్రారంభించాలి. ఇందులో భాగంగా ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజలను చైతన్యవంతం చేయాలి. 'మై నేషన్, నేషన్ ఫస్ట్' (నా దేశం, దేశమే ప్రథమం)

- మిగతా 2లో

## ఎల్ నినో ముప్పు: కార్యాచరణకు సీఎం చంద్రబాబు ఆదేశాలు..

### 'జలధార-జలహారతి' నిరంతరం



- ఎల్ నినో ప్రభావంతో 39 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం
- 'జలధార-జలహారతి' కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని సీఎం ఆదేశం
- తాగునీటి సరఫరా, పంటల రక్షణకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన
- పశుగ్రాసం కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశం
- నీటి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం

- మిగతా 2లో




## డీలిమిటేషన్‌పై తగ్గేదే లేదన్న విజయ్ సర్కార్..

### నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తీర్మానం

పెన్ పవర్ డెస్క్: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై విజయ్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోన్న డీలిమిటేషన్?కు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. శనివారం (ఆగస్ట్ 8) సీఎం విజయ్ నేతృత్వంలో జరిగిన తమిళనాడు ఎంపీల అఖిలపక్ష భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.మహిళా

- మిగతా 2లో



## మోదీతో సుఖ్‌బీర్ బాదల్ భేటీ..

### పొత్తు పునరుద్ధరణ దిశగా బీజేపీ-శిరోమణి అకాలీదళ్ కసరత్తు?

- డీలిమిటేషన్ కు మద్దతు ప్రకటించిన సుఖ్‌బీర్ సింగ్ బాదల్
- గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన శిరోమణి అకాలీదళ్
- ప్రస్తుతం పంజాబ్‌లో మారుతున్న రాజకీయ పరిణామాలు

పెన్ పవర్ డెస్క్:శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమైన మరుసటి రోజే కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకు న్నాయి. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు బాదల్ మద్దతు ప్రకటించారు. దీంతో, పంజాబ్‌లో బీజేపీ – అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు పొడుస్తోందనే చర్చలు ఊపందుకున్నాయి.

- మిగతా 2లో

## ఢిల్లీ పోలీసుల్లా ప్రవర్తించొద్దు.. తన భద్రతా అధికారిపై అభిజీత్ దీప్కే ఆగ్రహం

- తన భద్రతా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అభిజీత్ డిప్కే
- అతిథులను కలవకుండా ఎస్ఐ అడ్డుకుంటున్నారని ఆరోపణ
- ఢిల్లీ పోలీసుల్లా ప్రవర్తించొద్దంటూ అధికారిపై ఫైర్
- అతడిని విధుల నుంచి తొలగించాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు



పెన్ పవర్ డెస్క్:కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తన నివాసం వద్ద భద్రతా విధుల్లో ఉన్న ఓ పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కలిసేందుకు వచ్చే సందర్శకుల పట్ల సదరు అధికారి దురుసుగా ప్రవర్తిస్తున్నారని, వారిని అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ వెంటనే

- మిగతా 2లో

## వెంకటేశ్, సురేశ్ బాబు, రానాలకు హైకోర్టులో చుక్కెదురు!



- డెక్కన్ కిచెన్ ప్రాపర్టీ వివాదం
- నాంపల్లి కోర్టులో ఉన్న కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో దగ్గుబాటి ఫ్యామిలీ పిటిషన్
- కేసును నాంపల్లి కోర్టులోనే తేల్చుకోవాలన్న హైకోర్టు

- మిగతా 2లో



## నేడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లనున్న కేసీఆర్

- అనారోగ్య కారణాలతో ఇటీవల కన్నుమూసిన పెద్ది సుదర్శన్ రెడ్డి
- పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించనున్న కేసీఆర్
- ఇప్పటికే పెద్ది కుటుంబానికి రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించిన కేసీఆర్

పెన్ పవర్ డెస్క్:పార్టీ ఆవిర్భావం నుంచి తనకు అత్యంత ఆప్తుడిగా, ముఖ్య అనుచరుడిగా ఉన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో విషాదంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయన కుటుంబాన్ని స్వయంగా పరామర్శించనున్నారు. ఇందుకోసం నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని పెద్ది స్వగ్రామమైన నల్లబెల్లికి రేపు ఆయన వెళ్లనున్నారు. ఇంటి పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి కష్టకాలంలో పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుందనే భరోసా ఇవ్వనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పెద్ది సుదర్శన్ రెడ్డి

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# కాక్రోచ్ కు నిధులెలా వస్తున్నాయ్...

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) గురించి రోజువారీగా కొత్త వివరాలు బయటకు వస్తున్నాయి. పార్టీ నాయకత్వం, దాని వ్యూహాలు, వెనుక ఉన్న శక్తులు, అసలు ప్రణాళిక ఏమిటి అన్న అంశాలపై అనేక సందేహాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ నాయకుల వ్యక్తిగత జీవితాలు, ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఉద్యమాలు నడిపే వారు సమాజానికి జవాబుదారులుగా ఉండాలని ఆశించే సందర్భంలో, వారి స్వంత నేపథ్యాలపై స్పష్టత లేకపోవడం చర్చకు దారితీస్తోంది.

సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే గురించి అనేక ప్రశ్నలు వస్తున్నాయి. ఆయన తండ్రి మహారాష్ట్ర ప్రభుత్వ విభాగంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేస్తూ, నెలకు సుమారు 50 వేల నుంచి 60 వేల రూపాయల వేతనం పొందుతున్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ శంభాజీనగర్‌లో ఉన్న ఆయన భవనం రెండు కోట్ల రూపాయలకు పైగా విలువైనదిగా అంచనా. ఆ ఇంట్లోని సదుపాయాలు, అక్కడ జరిగిన సమావేశాల్లో మద్యం సరఫరా విధానం, పెద్ద ఎత్తున కార్టన్ల రాకపోకలు వంటి వివరాలు చూస్తే, ఆదాయానికి తగిన జీవనస్థాయి లేదన్న సందేహం ఏర్పడుతోంది.అభిజిత్ అమెరికాలో చదువు, కోర్సు, సహచరులు, విశ్వవిద్యాలయం గురించి స్పష్టమైన సమాధానాలు ఇవ్వడం లేదు. ప్రశ్నలు వచ్చినప్పుడు "సమయం వచ్చినప్పుడు చెబుతాను" అని దాటవేస్తున్నారు. జార్ఖండ్ ఉద్యమానికి మద్దతు ఇవ్వలేనని జ్వరం కారణంగా చెప్పిన మరుసటి రోజే మహారాష్ట్రలో సమావేశం నిర్వహించి కోక్ తాగిన వివరాలు కూడా అసమతుల్యతను చూపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిధుల మూలం ఏమిటి, కుటుంబ ఆదాయంతో ఇంతటి జీవనశైలి ఎలా సాధ్యమవుతుంది అన్న ప్రశ్నలు సహజంగా తలెత్తుతున్నాయి.ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ నాయకురాలు నేహా బోరా 26 రోజుల పాటు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఆమె వయసు 29, గత 15 ఏళ్లుగా ఇంటికి దూరంగా ఉన్నట్లు తెలిపారు. అంటే కౌమార దశ నుంచే వామపక్ష ఉద్యమాల్లో చురుకుగా ఉన్నట్లు అర్థం. అయితే చదువు, ఫీజులు, నిర్వహణ ఖర్చులు ఎవరు భరిస్తున్నారు, ఎలా జీవిస్తున్నారు అన్న విషయాల్లో స్పష్టత లేదు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత ఆమె చేసిన నృత్యం, 20 నిమిషాలపాటు అనర్గళంగా మాట్లాడిన విధానం చూస్తే, దీర్ఘకాల నిరాహార దీక్ష చేసిన వ్యక్తి శారీరక స్థితికి సరిపోని ఉత్సాహం కనిపించింది. ఇలాంటి వైరుధ్యాలు ప్రజల్లో అనుమానాలను పెంచుతున్నాయి.సౌరభ్ దాస్ ఢిల్లీలో అత్యంత ఖరీదైన ప్రాంతంలో నివసిస్తున్నారు. నెలకు పది లక్షల రూపాయల అద్దె ఉన్న ఇంట్లో ఉంటున్నారు. దీనిని ఆయన తిరస్కరించడం లేదు. ఇల్లు ఆయన పేరిట లేకపోయినా, ముగ్గురు ఉద్యోగులు, కారు సౌకర్యాలతో విలాసవంతంగా జీవిస్తున్నారు. ఉద్యమ కార్యకర్తగా ఇంతటి జీవనస్థాయి ఎలా సాధ్యమవుతుంది అన్నది మరో ముఖ్య ప్రశ్న.సీజేపీ రిజిస్టర్డ్ బాడీ కాదు. ఆర్ఎస్ఎస్‌ను రిజిస్టర్ చేయాలని కోరే వారు సీజేపీ విషయంలో అదే ప్రమాణాన్ని వర్తింపజేయకపోవడం గమనార్హం. ఉద్యమాలకు, సమావేశాలకు, ప్రయాణాలకు అవసరమైన నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, నాయకులు ఎలా మనుగడ సాగిస్తున్నారు అన్న విషయాల్లో పారదర్శకత లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది.ప్రజలను ప్రశ్నించే వారు తమ వ్యక్తిగత, ఆర్థిక విషయాల్లో కూడా స్పష్టంగా ఉండాలి. సైలెన్స్ లేదా దాటవేత ధోరణి అనుమానాలను మరింత పెంచుతుంది. సమాజం ఆశించేది సమాధానాలు, స్పష్టత, జవాబుదారీతనం. ఇవి లేకపోతే ఏ ఉద్యమమైనా విశ్వసనీయతను కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

# అమరావతి పనుల్లో అవినీతి? సీపీఐ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు

అమరావతి రాజధాని నిర్మాణ పనులపై సీపీఐ అగ్రనేత కె. నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజధానిలో పనులు వేగవంతంగా సాగుతుండటాన్ని ఆయన స్వాగతిస్తూనే, అదే స్థాయిలో అవినీతి కూడా పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని నారాయణ పేర్కొన్నారు. ఎల్ అండ్ టీ సంస్థ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్లు అద్భుతంగా ఉన్నాయని, ఎన్‌సీసీ సంస్థ సచివాలయ నిర్మాణ పనులను చురుకుగా ముందుకు తీసుకెళుతోందని ఆయన కొనియాడారు. అయితే, గడిచిన పదేళ్ల కాలంలో రాజధాని నిర్మాణానికి తీవ్ర విఘాతం కలిగిందని విమర్శించారు. తొలి ఐదేళ్లలో ప్రాధాన్యతాలను గుర్తించకపోవడం వల్ల జాప్యం జరిగిందని, ఆ తర్వాతి ఐదేళ్లలో రాజధానికి తీరని నష్టం వాటిల్లిందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాల్లో భారీగా అవినీతి చోటుచేసుకుంటోందన్న వాదన బలంగా ఉందని, అవినీతి పునాదులు పటిష్ఠమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు. ద్రవ్యోల్బణం ప్రాతిపదికన అవినీతి అనధికారికంగా చట్టబద్ధమవుతోందంటూ విచారం వ్యక్తం చేశారు. ఏదేమైనా రాజధాని నిర్మాణాన్ని మాత్రం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మిగతా అంశాలను తెలివైన ప్రజలే చూసుకుంటారని, ప్రభుత్వం అనవసర విషయాలకు ప్రాధాన్యత ఇవ్వకూడదని ఆయన సూచించారు.

## కూటమి ప్రభుత్వానికి మద్దతుగా కర్నూలులో డీఎస్సీ విజేతల భారీ ర్యాలీ

- మొదటి పేజి తరువాయి

ఉపాధ్యాయ సంఘాలు ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. "థ్యాంక్యూ సీఎం సార్.. థ్యాంక్యూ లోకేశ్ సార్" అంటూ నినాదాలు చేస్తూ, తమ నియామకాలకు కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చిత్రాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తాము ఎన్నో ఏళ్లుగా కష్టపడి చదివి, పూర్తి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు సాధించామని స్పష్టం చేశారు. తమ నియామక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, తాము ఎవరికీ లంచాలు ఇచ్చి ఉద్యోగాలు పొందలేదని అన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ తమపై, ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని, ఈ అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.మెగా డీఎస్సీ 2025 నియామకాలలో స్పోర్ట్స్ కోటా, పేపర్ లీక్ అంటూ వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలని, విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే, నియామక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేదని ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పలుమార్లు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, తమ నియామకాలపై జరుగుతున్న కుట్రలను ఖండిస్తూ ఉపాధ్యాయులు స్వయంగా ర్యాలీ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఎల్ నినో ముప్పు: కార్యాచరణకు సీఎం చంద్రబాబు ఆదేశాలు.. 'జలధార-జలహారతి' నిరంతరం

రాష్ట్రంపై ఎల్ నినో ప్రభావం అంచనాలకు మించి తీవ్రంగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయని, ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. జల వనరుల పరిరక్షణ కోసం చేపట్టిన 'జలధార-జలహారతి' కార్యక్రమాన్ని ఇకపై ఒక నిరంతర కార్యక్రమంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా, పంటల పరిరక్షణ, భూగర్భ జలాల పెంపునకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన దిశానిర్దేశం చేశారు. శనివారం తన క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి.. జలధార-జలహారతి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

**39 శాతం లోటు వర్షపాతం.. తీవ్ర నీటి సంక్షోభం**

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం సాధారణం కంటే 39 శాతం తక్కువగా నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జూన్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో సాధారణంగా 867 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 525 మి.మీ. మాత్రమే కురిసే అవకాశం ఉందని అంచనాలను నివేదించారు. ముఖ్యంగా ఆగస్టు నెలలో లోటు 56 శాతానికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వర్షాభావ పరిస్థితుల ప్రభావం ఇప్పటికే రిజర్వాయర్లపై స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని బేసిన్లలో కలిపి ప్రస్తుతం 563.05 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండగా, గతేడాది ఇదే సమయానికి 825.67 టీఎంసీల నీరు అందుబాటులో ఉండేదని పోల్చి చెప్పారు. ఆగస్టు నుంచి భూగర్భ జలమట్టాలు కూడా వేగంగా పడిపోయే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.

**తాగునీటి సరఫరాకే అగ్ర ప్రాధాన్యం**

ఎల్ నినో తీవ్రత దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వెలుగోడు, గోరకల్లు, అవుకు, జీడిపల్లి, చెర్లోపల్లి వంటి రిజర్వాయర్లలో తాగునీటి అవసరాల కోసం ప్రత్యేకంగా నీటిని నిల్వ చేయాలని సూచించారు. నాగార్జున సాగర్ కాలువల ద్వారా వివిధ జిల్లాల తాగునీటి అవసరాలకు నీటి కేటాయింపులపై వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద నీటిని ఒడిసి పట్టుకుని, ప్రాజెక్టులను వీలైనంత మేర నింపాలని దిశానిర్దేశం చేశారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు.

**పంటలు, పశుసంపద రక్షణకు చర్యలు**

వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ ఇప్పటికే సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు ప్రాధాన్యతా క్రమంలో నీటిని విడుదల చేయాలని సీఎం సూచించారు. భవిష్యత్తులో తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించడంపై దృష్టి సారించాలని చెప్పారు. అదే సమయంలో, పరిశ్రమలకు కూడా నీటి కొరత లేకుండా చూడాలన్నారు. పశు గ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల గోకులాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటి వినియోగం, పొదుపుపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని కోరారు.

ఈ సమీక్షలో అధికారులు 'జలధార-జలహారతి' కార్యక్రమ పురోగతిని సీఎంకు వివరించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా రూ.3,409.35 కోట్ల అంచనాతో 82,865 పనులు గుర్తించగా, ఇప్పటికే 79,826 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. చెరువులు, ఫీడర్ ఛానళ్లు, ఫార్మ్ పాండ్ల వంటి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు, నీటిపారుదల, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటా జాతీయ జెండా..

- మొదటి పేజి తరువాయి

అనే భావన ప్రతి ఒక్కరిలోనూ కలిగించాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ప్రజలు కేవలం ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులుగా మిగిలిపోకుండా, రాష్ట్ర భవిష్యత్ నిర్మాణంలో కీలక భాగస్వాములుగా (స్టేక్‌హోల్డర్లు) మారాలని చంద్రబాబు ఆకాంక్షిం చారు. "రాష్ట్ర, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత, విద్యార్థుల శక్తిసామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలి. వారి ఆలోచనలకు, ఉత్సాహానికి సరైన వేదిక కల్పించాలి. గ్రామస్థాయి నుంచి నాయకత్వ లక్షణాలున్న వారిని ప్రోత్సహించాలి. ఒకప్పుడు గ్రామాల్లో ఉన్న స్వచ్ఛంద సేవా స్ఫూర్తిని పునరుద్ధరించడానికి ఈ కార్యక్రమం దోహదపడాలి" అని ఆయన వివరించారు.

2047 లక్ష్యాల సాధన దిశగా ఏటా సాధించిన ప్రగతిపై ప్రతి ఆగస్టు 15న నివేదికలు సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, పలువురు ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రపంచం ఎలా మారుతుందో చెప్పలేం.. కానీ, గెలవాలంటే..!

ప్రపంచం వేగంగా మారుతోంది.. టెక్నాలజీతో పాటు ఉద్యోగాలు, పరిశ్రమలు కూడా కొత్త రూపం దాలుస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ ప్రయాణంలో ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ఉండేవారే భవిష్యత్తులో విజయం సాధిస్తారని అన్నారు.ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో శనివారం మోదీ ప్రసంగించారు. ప్రపంచంలో వ్యూహాత్మక మార్పులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. టెక్నాలజీ అభివృద్ధి ఈ మార్పులకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రాబోయే 20-30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో కచ్చితంగా చెప్పలేమన్నారు. అయితే మార్పులు సవాళ్లతో పాటు కొత్త అవకాశాలను కూడా తీసుకొస్తాయని తెలిపారు.ప్రస్తుత తరం యువతకు ప్రత్యేక బాధ్యత ఉందని మోదీ అన్నారు. వచ్చే 30-35 ఏళ్లలో వారు తీసుకునే నిర్ణయాలు 'వికసిత్ భారత్' ప్రయాణంపై ప్రభావం చూపుతాయని చెప్పారు. తాము తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుందో యువత ఆలోచించాలని సూచించారు.పరిశోధన, కొత్త ఆలోచనల్లోనూ యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని మోదీ చెప్పారు. ప్రధానమంత్రి రీసెర్చ్ ఫెలోషిప్, రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ పథకం ద్వారా యువ పరిశోధకులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ పరిశోధనా సంస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. పరిశోధన రంగానికి రూ.1 లక్ష కోట్ల వరకు నిధులు సమకూరుస్తున్నట్లు వెల్లడించారు.'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్' ద్వారా ప్రముఖ అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ దేశంలోని చిన్న పట్టణాలకూ అదనపు ఖర్చు లేకుండా అందుతున్నాయని మోదీ తెలిపారు. ఐఐటీ ఢిల్లీలో 3,000 మందికి పైగా విద్యార్థులకు పట్టాలు అందించారు. ఇందులో 587 మంది పీహెచ్‌డీ విద్యార్థులు ఉన్నారు.అదే కార్యక్రమంలో ఐఐటీ ఢిల్లీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరమ్ ప్రజ్ఞ' ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ సదుపాయాన్ని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇది ఏఐ, డేటా సైన్స్, ఆధునిక కంప్యూటింగ్, పరిశోధనకు ఉపయోగపడనుంది.

# వివేకా హత్య వెనుక కచ్చితంగా పెద్ద కుట్ర ఉంది:

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఆయన కుమార్తె డాక్టర్ వైఎస్ సునీతా రెడ్డి, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. తన తండ్రి హత్యకు గురై ఏడేళ్లకు పైగా గడిచినా తమ కుటుంబానికి ఇంతవరకు పూర్తి న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా హత్య వెనుక కచ్చితంగా పెద్ద కుట్ర ఉందని ఉద్ఘాటించారు. కేసు దర్యాప్తులో వెలుగు చూడని అనేక కీలక అంశాలను వెలికితీయాలని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆమె తన లేఖలో కోరారు.ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు జరిగిన సీబీఐ దర్యాప్తు, తదనంతర పరిణామాలను సునీత తన లేఖలో రాష్ట్రపతికి వివరించారు. హత్య జరిగి ఇన్నేళ్లయినా నేటికీ హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకోలేకపోవడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. హత్య వెనుక ఉన్న పెద్ద కుట్రను, కోట్లాది రూపాయల ఆర్థిక లావాదేవీల కోణాన్ని సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు. దర్యాప్తులో కొన్ని కీలకమైన అంశాలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు దిశ, ఈనాడు పత్రికలు కథనాలు ప్రచురించాయి.ముఖ్యంగా, వివేకా హత్య వార్త బయటకు రాకముందే అప్పటి ప్రతిపక్ష నేత జగన్ కు ఎలా తెలిసిందనే అంశాన్ని లోతుగా దర్యాప్తు చేయాలని సునీత కోరారు. ఈ విషయంలో జగన్ పాత్రపై విచారణ జరపాల్సి ఉందని 2023 మే 25న సీబీఐ స్వయంగా హైకోర్టులో దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌ను ఆమె తన లేఖలో ఉటంకించారు. ఈ కీలక అంశాన్ని ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను (సిట్) ఏర్పాటు చేసినా, ఆ తర్వాత సీబీఐ నాలుగు చార్జిషీట్లు దాఖలు చేసినా, కేసులో లోతైన దర్యాప్తు జరగలేదనే భావనను ఆమె వ్యక్తం చేశారు.తాను న్యాయస్థానాల విచారణలో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని, దర్యాప్తులో ఇప్పటివరకు బయటకు రాని వాస్తవాలను వెలికితీయాలన్నదే తన ఉద్దేశమని సునీత స్పష్టం చేశారు. ఈ కేసు దర్యాప్తును డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) లేదా కేంద్ర హోం మంత్రిత్వ శాఖలోని అధికారికి బదిలీ చేయాలని అభ్యర్థించారు. నిర్ణీత కాలపరిమితిలో దర్యాప్తును సంతృప్తికరంగా ముగించి, వాస్తవాలను నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతితో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం, న్యాయ శాఖ మంత్రులు, ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిలకు కూడా ఆమె ఈ లేఖ ప్రతులను పంపారు. ఏడేళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్నామని, ఇకనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు సునీత తన లేఖలో పేర్కొన్నారు.

## వెంకటేశ్, సురేశ్ బాబు, రానాలకు హైకోర్టులో చుక్కెదురు!

టాలీవుడ్ ప్రముఖులు దగ్గుబాటి వెంకటేశ్, సురేశ్ బాబు, రానాలకు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఫిల్మ్‌నగర్‌లోని ప్రసిద్ధ 'డెక్కన్ కిచెన్' ప్రాపర్టీ వివాదానికి సంబంధించి నాంపల్లి కోర్టులో తమపై పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. తుకారాంజీ తిరస్కరించారు. వెంకటేశ్, సురేశ్ బాబు, రానాతో పాటు దగ్గుబాటి అభిరామ్, అకౌంటెంట్ గడ్డం విశ్వనాథమ్‌లు సమర్పించిన రద్దు (క్వాష్) పిటిషన్‌లో ఎలాంటి బలమైన కారణాలు లేవని స్పష్టం చేస్తూ కొట్టివేశారు.

లీజు గడువు ముగియకముందే దగ్గుబాటి కుటుంబం జీహెచ్‌ఎంసీ అధికారులతో కుమ్మక్కై తమ ప్రాపర్టీలోకి అక్రమంగా ప్రవేశించిందని, అక్కడి నిర్మాణాలను బలవంతంగా కూల్చివేసి బెదిరింపులకు దిగారని కోరె నందు కుమార్ గతంలో కేసు పెట్టారు. ఇది కేవలం లీజుకు సంబంధించిన సివిల్ వివాదమని, క్రిమినల్ కేసు కాదని నిందితులు వాదించినప్పటికీ... ఈ వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు చట్టబద్ధమైన ప్రాతిపదిక లేదని స్పష్టం చేసిన హైకోర్టు, నాంపల్లి కోర్టులోని విచారణ కొనసాగేలా ఆదేశించింది.

## నేడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లనున్న కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

కుటుంబంతో పాటు నర్సంపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కలిసి కేసీఆర్ ధైర్యం చెప్పనున్నారు. కాగా, ఇప్పటికే పెద్ది కుటుంబాన్ని ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## డీలిమిటేషన్‌పై తగ్గేదే లేదన్న విజయ్ సర్కార్..

- మొదటి పేజి తరువాయి

రిజర్వేషన్ బిల్లుతో ముడిపెడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోన్న డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చించేందుకు రాష్ట్ర ఎంపీలతో సీఎం విజయ్ (ఆగస్ట్ 8) అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ప్రధాన ప్రతిపక్షమైన డీఎంకే, అన్నాడీఎంకే, పీఎంకే, ఎండీఎండీకే బహిష్కరించాయి. అధికార టీవీకే కూటమికి చెందిన కాంగ్రెస్, వీసీకే, సీపీఐ, సీపీఐ(ఎం), ఎండీఎంకే, ఐయూఎంఎల్ పార్టీల ప్రతినిధులు మాత్రమే ఈ సమావేశంలో పాల్గొన్నారు. లోక్ సభ, రాజ్య సభలో రాష్ట్రానికి చెందిన మొత్తం 57 మంది ఎంపీలలో 37 మంది ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. రాబోయే 40 నుంచి 50 ఏళ్ల వరకు ప్రజాప్రతినిధుల స్థానాల్లో ఎలాంటి మార్పులు చేయొద్దని.. ప్రస్తుతమున్న లోక్‌సభ స్థానాల సంఖ్యను అలాగే కొనసాగించాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం ఒకవేళ డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టిన 1971 జనాభా లెక్కల ప్రకారమే చేయాలని డిమాండ్ చేశారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన తమిళనాడు లాంటి ప్రగతిశీల రాష్ట్రాల పార్లమెంటు ప్రాతినిధ్యాన్ని తగ్గించడం అన్యాయమని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

## మోదీతో సుఖ్‌బీర్ బాదల్ భేటీ.. పొత్తు పునరుద్ధరణ దిశగా బీజేపీ-శిరోమణి అకాలీదళ్ కసరత్తు?

- మొదటి పేజి తరువాయి

ప్రధానితో జరిగిన భేటీ సానుకూలంగా జరిగిందని, పంజాబ్ అభివృద్ధి, రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా కూటమి పునరుద్ధరణ దిశగా అడుగులు పడుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.

గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన అకాలీదళ్, ప్రస్తుతం పంజాబ్‌లో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో మళ్లీ కమలం పార్టీతో జతకట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పునర్విభజనపై కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతు పలకడం కూడా ఈ పొత్తు సంకేతాలలో భాగమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ భేటీ పంజాబ్ రాజకీయాల్లో కొత్త మైత్రికి దారితీస్తుందనే చర్చలు జోరందుకున్నాయి.

## ఢిల్లీ పోలీసుల్లా ప్రవర్తించొద్దు.. తన భద్రతా అధికారిపై అభిజీత్ దీప్కే ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

అతడిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో శుక్రవారం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.నీట్ పేపర్ లీక్ వంటి విద్యార్థి సమస్యలపై పోరాటం ద్వారా 30 ఏళ్ల అభిజీత్ దీప్కే ప్రాచుర్యంలోకి వచ్చారు. ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు ఆన్‌లైన్‌లో బెదిరింపులు రావడంతో వాలుజ్ ఎంఐడీసీ ప్రాంతంలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు. అయితే, మఫ్టీలో ఉన్న సురేశ్ అనే ఎస్ఐ తనను కలిసేందుకు వచ్చే వారిని లోపలికి రానీయకుండా ఆటంకం కలిగిస్తున్నారని దీప్కే ఆరోపించారు.

వైరల్ అవుతున్న ఓ వీడియోలో అభిజీత్ దీప్కే సదరు ఎస్ఐని నిలదీస్తూ,"నేను రమ్మని పిలుస్తున్నప్పుడు ప్రజలను అనుమతించడానికి మీకేంటి ఇబ్బంది? ఢిల్లీ పోలీసుల్లా ఎందుకు ప్రవర్తిస్తున్నారు? ఇప్పటివరకు ఎలాంటి సమస్యా తలెత్తలేదు, మిమ్మల్ని ఇప్పుడే మొదటిసారి చూస్తున్నాను. నేను ఎవరిని కలవాలి, ఎవరిని కలవకూడదు అనేది మీరు నిర్ణయించలేరు. దయచేసి ఇక్కడి నుంచి వెళ్ళిపోండి, మీరు నా ఇంట్లో ఉండాల్సిన అవసరం లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేయడం కనిపించింది.మరో వీడియోలో ఆయన ఓ ఉన్నతాధికారితో ఫోన్‌లో మాట్లాడుతూ, "సురేశ్ అనే ఎస్ఐ ఇక్కడ చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఇలా చేస్తున్నారా? ఆయన నాకు వద్దు, వెంటనే ఇక్కడి నుంచి తొలగించండి" అని కోరారు.అంతేకాకుండా, రాష్ట్ర సీఐడీకి చెందిన సిబ్బంది మఫ్టీలో తన ఇంటి పరిసరాల్లో ఉంటూ 'హిట్ స్ప్రే' అనే వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నారని దీప్కే ఆరోపించారు. ఓ విలేకరి ఒక అధికారి ఫోన్‌లో ఈ గ్రూప్‌ను గమనించారని ఆయన పేర్కొన్నారు.

# పొట్టిలంక బ్రిడ్జి నిర్మాణానికి 4.88 కోట్ల మంజూరు



**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగస్టు 8:** కడియం మండలం దుళ్ల గ్రామంలో "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి-సంక్షేమం" డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల శనివారం పాల్గొన్నారు. చేనేతన్నకు భరోసాగా కూటమి ప్రభుత్వం ఉందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. కడియం మండలం దుళ్ల గ్రామంలో 25 లక్షలతో యర్ర కాలనీ లో డ్రైనేజీ సంపు, మోటారు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. 52 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీలు ప్రారంభంచారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని స్థానిక బీసీ కమ్యూనిటీ హాల్ లో చేనేత దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ సంవత్సరానికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మగ్గం నేసే వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో 1 కోటి 40 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, 52 లక్షలతో పూర్తి అయిన పనులను ప్రారంభించా మన్నారు. పొట్టిలంక గ్రామంలో వీవర్స్ కాలనీ లో జి.ఎస్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 మంది కుటుంబాలకు చీరలు పంపిణీ చేసారు. పొట్టిలంక వాసుల చిరకాల సమస్య బ్రిడ్జి నిర్మాణమని, రూ.4.88 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు మొదలు పెడతామని తెలిపారు. దుళ్ల గ్రామంలో రెండేళ్ల సంక్షేమ విజయాలను ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, ఏఎంసి వైస్ చైర్మన్ బోడపాటి గోపి, గ్రామ పార్టీ గుర్రపు సత్యనారాయణ, సురపరెడ్డి భరత్, ముమ్మిడి దేవి నాగేశ్వరరావు, తూము శ్రీను, గట్టి సుబ్బారావు, చెల్లుబోయిన శ్రీనివాస్, ప్రత్తిపాటి రామారావు, నాగిరెడ్డి రామకృష్ణ, పాఠంశెట్టి రాంజీ, కంటిపూడి శ్రీనివాస్, , , గోపి రాముడు, వీరబ్రహ్మం, టేకూరి శ్రీనివాస్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# రేపాక ఆశ్రమ బాలుర హై స్కూల్ ను రాష్ట్ర చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు గాంధీ బాబు, నరసింహమూర్తి ఆకస్మిక తనిఖీ





-విద్యార్థులతో కలిసి భోజనం

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు8.** మండలంలోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పోషకాహారం నాణ్యతపై రాష్ట్ర చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు.రాష్ట్ర చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు గాంధీ బాబు,నరసింహమూర్తి,కూనవరం మండలంలోని ఏపీటీ డబ్ల్యూఆర్ఎస్ కోతులగుట్ట మరియు ఏహెచ్ఎస్ రేపాక పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా తరగతి గదులు, హాస్టల్,వంటశాలలను పరిశీలించారు.పాఠశాలల్లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,విద్యార్థులకు అందుతున్న భోజన వస్తువుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషన్ సభ్యులు,ప్రతి నెలా జరిగే హెచ్ బి టెస్ట్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు పోషకాహారం యొక్క విలువ, ఆరోగ్యప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.కమిషన్ సభ్యులు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం యొక్క రుచి,నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఇంకా మెరుగైన నాణ్యతతో కూడిన భోజనం అందించాలని వంట సిబ్బందికి,అధికారులకు సూచించారు.అదేవిధంగావిద్యార్థుల సమస్యలు,పాఠశాల సిబ్బంది ఇబ్బందుల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు.చిన్నారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి లక్ష్మయ్య,ఐసిడిఎస్ పీవో మల్లిక,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

- ఆగస్టు 10న రంపచోడవరంలో జిల్లా స్థాయి కార్యక్రమం
- గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ కె. దినేష్‌కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 8:** పోలవరం జిల్లా ఏర్పాటు అనంతరం తొలిసారిగా నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, వినూత్నంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. దినేష్‌కుమార్ తెలిపారు. ఆగస్టు 10న రంపచోడవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జిల్లా స్థాయి వేడుకలు నిర్వహించనున్నట్లు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని వివిధ మండలాల నుంచి గిరిజనులు, యువత, కళాబృందాలను ఆహ్వానించి ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం ప్రతిబింబించేలా కార్యక్రమాలను రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజనుల వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేయడం, వారి హక్కులపై అవగాహన కల్పించడం వేడుకల ప్రధాన ఉద్దేశమన్నారు.వేడుకల్లో క్రీడా పోటీలు, సంప్రదాయ నృత్యాలు, జానపద ప్రదర్శనలు, గిరిజన కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గిరిజన హక్కులు, అటవీ హక్కుల చట్టం, పేసా చట్టం, 1/70 చట్టం తదితర అంశాలపై న్యాయ నిపుణులు, సంబంధిత అధికారులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**నాటికలు, సాంస్కృతిక పోటీలకు నగదు బహుమతులు**

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే నాటికలు, సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రత్యేక పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి బహుమతిగా రూ.30 వేలు, రెండో బహుమతిగా రూ.20 వేలు, మూడో బహుమతిగా రూ.10 వేలు అందించనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన బృందాలకు జిల్లా స్థాయి ప్రధాన వేడుకల్లో ప్రజల సమక్షంలో ప్రదర్శనకు అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.అదేవిధంగా ఆదివాసీ సంప్రదాయాలు, హస్తకళలు, వంటకాలు, జీవన విధానాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, కళాబృందాలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని గిరిజన ప్రజలకు కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్ దినేష్‌కుమార్



పరిపాలన--న్యాయ సేవల సమన్వయంపై చర్చ

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 8:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానాను పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్‌కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమహేంద్రవరంలోని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నివాసంలో జరిగిన ఈ భేటీలో జిల్లా అభివృద్ధి, ప్రజా ప్రయోజన కార్యక్రమాల అమలులో పరిపాలన--న్యాయవ్యవస్థ మధ్య సమన్వయంపై చర్చించారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రంపచోడవరంలో నిర్వహించనున్న "మెగా ట్రైబల్ లీగల్ లిటరసీ క్యాంప్--న్యూ మాడ్యూల్ క్యాంప్" ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రజలకు అందుతున్న న్యాయ సేవలను మరింత విస్తృతం చేయడం, న్యాయ అవగాహన కార్యక్రమాలను బలోపేతం చేయడం, ప్రభుత్వ శాఖలు--న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై ఇరువురు చర్చించారు.ప్రజలకు మరింత సమర్థవంతమైన న్యాయ సేవలు అందించేందుకు పరస్పర సహకారంతో సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ జిల్లా ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆగస్టు 11న రంపలో పీజీఆర్ఎస్--రెవెన్యూ క్లినిక్

- ఆగస్టు 10కు బదులుగా 11న నిర్వహణ
- అర్జీల స్వీకరణకు 1100 టోల్‌ఫ్రీ నంబర్.. ఫీడ్‌బ్యాక్‌కు క్యూ.ఆర్. కోడ్
- జిల్లా కలెక్టర్ కె. దినేష్‌కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 8:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రంపచోడవరం కేంద్రంగా ఆగస్టు 9, 10 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఆగస్టు 10న నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)--రెవెన్యూ క్లినిక్‌ను ఆగస్టు 11న నిర్వహించనున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్‌కుమార్ తెలిపారు.రంపచోడవరంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ఈ మార్పును గమనించి పీజీఆర్ఎస్--రెవెన్యూ క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అర్జీలను 1100 టోల్‌ఫ్రీ నంబర్‌తో పాటు మీకోసం వెబ్‌సైట్ ద్వారా కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించేందుకు పీజీఆర్ఎస్ కేంద్రాల్లో పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేలా క్యూ.ఆర్. కోడ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సేవలు పొందిన అనంతరం పౌరులు తమ మొబైల్ ఫోన్‌తో క్యూ.ఆర్. కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆదివాసీ హక్కులను కాల రాస్తున్నారు...

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి





- హక్కులను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగుతుంది
- ఆదివాసీ సంఘాలు చేపట్టిన బంద్ విజయవంతం

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 8.** మండలంలోని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ శనివారం ప్రశాంతంగా ముగిసింది.ఆదివాసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ,జీవో నెంబర్ 3 రద్దు,ఏజెన్సీ చట్టాల అమల్లో జాప్యం,పోలీసుల అణచివేతను నిరసిస్తూ నాయకులు,కార్యకర్తలు బంద్ నిర్వహించారు.ఆదివాసీల న్యాయమైన డిమాండ్లనుప్రభుత్వం వెంటనేపరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమస్యలుపరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ పాయం రంగమ్మ,జడ్పీటీసీ గుజ్జా విజయ, వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దయిన జీఓ నంబర్ 3ను పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని,అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసీల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల అభ్యున్నతి,హక్కుల పరిరక్షణ కోసం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులను అడ్డుపెట్టుకుని ఉద్యమాలను అణిచివేసేప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆదివాసీల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న సవతి తల్లి ప్రేమను నమ్మే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఆదివాసీల హక్కులను పటిష్టంగా అమలు చేయాలని,భావితరాల భవిష్యత్తు కోసం ఏజెన్సీ ప్రాంత చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.థింసా నృత్యాలతో గిన్నిస్ రికార్డులు సాధించిన ఘనత ఆదివాసీ బిడ్డలదేనని,అలాంటి ఆదివాసీ యువత భవిష్యత్తును కాపాడే చట్టాలు,జీఓలు మాత్రం ఎందుకు అమలుకు నోచుకోవడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించి వారి హక్కులను పరిరక్షించాలని కోరారు.మండలంలోని బురదగూడెం,కూటూరు,రేపాక, కొండాయిగూడెం,దుగుట్ట, నర్సింగాపేట గ్రామాల్లో బంద్ నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ధర్మేంద్ర కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బాబు బొర్రయ్య, తెల్లం తమ్మయ్య,పాయం సీతారామయ్య,లంబు శ్రీనివాను కరక రాజకుమార్,వెట్టి వినోద్, సున్నం అభిరామ్,మడకం పూర్ణయ్య,ఉయిక కన్నయ్య, లక్ష్మయ్య,మడకం సత్యనారాయణ,పాయం సత్యనారాయణ,కారం జయసుధ, అమ్మాజీ,నాగమణి,కారం కన్నారావు,సోడె ముత్తయ్య, విజయ్,బొగ్గరామారావు,గుండం బుచ్చమ్మ,తదితరులుపాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు**



**గంగవరం, పెన్ పవర్ ఆగస్టు 08:** రైతుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రైతులకు అందుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించడంతో పాటు, వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలవాలని ఆయన పిలుపునిచ్చారు.

గంగవరం మండలం జడేరు గ్రామంలోని 34, 35 బూత్‌ల పరిధిలో శనివారం టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో కనిగిరి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను, రైతులను కలిసి ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కనిగిరి రాంబాబు మాట్లాడుతూ.. రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందన్నారు. రైతులకు అవసరమైన మద్దతు, వ్యవసాయ రంగ అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో పార్టీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా పార్టీకి ప్రజలకు మధ్య మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాంబాబు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, మహిళలు, యువత, పేదలకు అందుతున్న ప్రభుత్వ సహాయాన్ని వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల టీడీపీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కనిగిరి సుభాష్, బూత్ ఇన్‌చార్జి పల్లాల వీరభద్రరెడ్డి, చేక్క మల్లిరాజు, బైరా కృష్ణ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో ఆదివాసీల బంద్ ప్రశాంతం..




**అడ్డతీగల, పెన్ పవర్,ఆగస్ట్ 08:** శనివారం మండల కేంద్రమైన అడ్డతీగల లో ఆదివాసీలు చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఆర్టీసీ బస్సు లు యధావిధిగా తిరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా బందోబస్తు నిర్వహించారు. అడ్డతీగల పురవీధుల్లో ఆదివాసీలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 30 నుండి 40 మంది పాల్గొన్నారు, ప్రభుత్వం చట్టాలను సక్రమముగా అమలు చేయాలని, ఆదివాసి హక్కులను కాపాడాలని నినాదాలు చేశారు.సాయంత్రం వరకు బంద్ యధావిధిగా కొనసాగింది.

## సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసి అందజేత



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఆగస్టు 8 ;** పేద మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ప్రభుత్వం సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీ నర్సాపురం గ్రామానికి చెందిన నార్లపాటి దుర్గారావుకు వైద్య చికిత్స నిమిత్తం 7.27 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ ఎల్వోసిని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. బాధిత కుటుంబం సభ్యులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసీగిరిజన సంఘాలుచేపట్టినబంద్,విజయవంతం





**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు. 8** జీవోనెంబర్,3పునరుద్ధరణ,1/70చట్టంను పకడ్బందీగాఅమలుచేయాలని,కోరుతూ ఆదివాసీగిరిజన సంఘాలపిలుపుమేరకు శనివారంపూనెంప్రదీప్,కుమార్,ఆధ్వర్యం లోచేపట్టినఏజన్సీబంద్,విజయవంతంగా ముగిసింది. గిరిజనగ్రామాల్లోఆదివాసీసం ఘాల,నాయకులు,విస్తృతంగాప్రచారం చేశారు. మండలంలోనిచొప్పల్లి,రామవరం, సున్నవారిగూడెం,అడవివెంకన్నగూడెం,పెద్ద మట్టపల్లి,రేఖపల్లి,ఉమ్మడివరం,తదితర గ్రా మాల్లోఉదయంనుండి,గిరిజననాయకులు రహదారులపైకివచ్చిరహదారులునిర్బంధిం చారు. గిరిజనసంఘాలుతమపూర్తిమద్దతు తెలిపారు. బంద్,కార్యక్రమంలోఆదివాసి,గిరి జన,జిల్లానాయకులుపులిసంతోష్,కుమార్, చిక్కాలబాలుకొండారెడ్డిసంఘం,నాయకులు కనకారెడ్డి,మాట్లాడుతూగిరిజనులరాజ్యాంగ బద్ధహక్కులపరిరక్షణ,జీవోనెంబర్,3.ను1/70 చట్టాలను,పకడ్బందీగా,అమలుచేయాలని,ఏ జన్సీలో,నూరుశాతంఉద్యోగఅవకాశాలు గిరి జనులకుకేటాయించాలని,ప్రత్యేక డీఎస్సీతీసు కురావాలని,ఏజెన్సీప్రాంతసమస్యలపరిష్కారం కోసంఈమన్యంబంద్,కుపిలుపునిచ్చినట్లుతెలి పారు. ఈబంద్,కుఆటోయూనియన్,నాయకుల ు, విద్యాసం స్థలు,స్వచ్ఛందం గాపాల్గొని,మద్దతుతెల పారు. ఈ కార్యక్రమంలోఎంపీపీకారంలక్ష్మి,గిరిజన సంఘంమండలజిల్లానాయకులుమండలఅధ్యక్ష ులుకారంసుం దరయ్య,మండల కార్యదర్శి,పూనెం ప్రదీప్,కుమార్, గిరిజనసంఘంసీనియర్,నాయకు లు,సున్నంరాజులు, సోయంచిన్నబాబు ,గిరిజనసం ఘంనాయకులుపాయ ంలక్ష్మణరావు,వేటగాని మ ల్లయ్య,సున్నంరాజు, పిట్టారామారావు,పులిబుజ్జి, కారంసత్తిబాబు, మీడియంసీతయ్య,తుర్రంబాబు రావు,తోడంరాజు, గొందిధారయ,పీసాకమిటీమం డలకార్యదర్శివేట గానిసూరిబాబు,ప్రజానాట్యమం డలివివిధ,సంఘాలనాయకులు,మండలగిరిజ నులు పోలీసుసిబ్బంది. తదితరులుపాల్గొన్నారు

## మిషన్ శక్తిశాట్ విద్యార్థిని జెస్సీకి మంత్రి కందుల దుర్గేష్ ప్రోత్సాహం

ఉచితంగా స్మార్ట్‌ఫోన్, విమాన టికెట్లు అందజేత



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 8:** కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష విజ్ఞాన రంగంలో బాలికల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మిషన్ శక్తిశాట్' ప్రాజెక్టుకు ఎంపికైన ధవళేశ్వరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కందుల జెస్సీకి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ నెరవేర్చారు. గత నెలలో విద్యార్థినికి ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్‌ఫోన్, స్మార్ట్‌వాచ్, పవర్ బ్యాంక్ లతో పాటు ఢిల్లీ ప్రయాణానికి విమాన టికెట్లను మంత్రి దుర్గేష్ ఉచితంగా అందించారు. ధవళేశ్వరానికి చెందిన జనసేన నాయకుడు యడ్ల మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం స్తానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో జెస్సీతో పాటు ఆమె తల్లిదండ్రు లను ఆహ్వానించి ఈ ప్రత్యేక కిట్‌ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అకుంఠిత దీక్షతో జాతీయ స్థాయి అంతరిక్ష ప్రయోగానికి ఎంపిక కావడం ఈ ప్రాంతానికి, రాష్ట్రానికి ఎంతో గర్వకారణమన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాల్లో ఆడపిల్లలు గగనతల సరిహద్దులను దాటి సరికొత్త శిఖరాలను అధిరోహించాలనన్నారు. జెస్సీ సాధించిన ఈ విజయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, బాలికలకు స్ఫూర్తిదా యకమన్నారు. ఆమె భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మంత్రి కందుల దుర్గేష్ ప్రోత్సాహానికి, అందించిన సహకారానికి విద్యార్థిని కందుల జెస్సీ, ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. యడ్ల మహేష్ బృందాన్ని మంత్రి దుర్గేష్ అభినందించారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ శ్రీ వాణీ ట్రస్ట్ అండ.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 08.** పెంటపాడు మండలం బోడపాడు కొత్త కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయానికి టీటీడీ శ్రీ వాణీ ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధుల్లో భాగంగా మొదటి విడత -- రూ.4,25,000/-
రెండవ విడత రూ.5,75,000/-
చెక్కులను ఈరోజు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గౌరవనీయులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.
ఈ సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు పుల్లా బాబి, జనసేన నాయకులు కట్టుబోయిన కృష్ణప్రసాద్, మట్టా సత్యనారాయణ , రాంబరికేల, బాలమురళి కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.
ఆలయ నిర్మాణానికి అందుతున్న ఈ సహకారం భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి మరింత బలం చేకూర్చాలని కోరుతున్నారు

## ఈ నెల 14న వరుపుల రాజా జయంతి సందర్బంగా ప్రత్తిపాడులో మెగా జాబ్ మేళా.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఆగస్టు 08:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్వర్గీయ వరుపుల రాజా జయంతి సందర్భంగా ఈ నెల 14 న ప్రత్తిపాడులో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు. దివంగత వరుపుల రాజా జయంతి సందర్భంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగంగా తమ నివాసం వద్ద ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. జాబ్ మేళాలో సుమారు 30 నుంచి 40 వరకు కార్పొరేట్ సంస్థలు పాల్గొని నిరుద్యోగ యువతకు వివిధ ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. చదువుకున్న యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందించాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సత్యప్రభ కోరారు. అనంతరం
మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,ఎంపీడీఓ, ఎంవీఆర్ కుమార్ బాబు,ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,గంటిమళ్ల రాజ్యలక్ష్మి,గోళ్ళ క్రాంతి సుధాకర్,అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పర్వత సురేష్,ధర్మవరం లింగంపర్తి,సొసైటీ అధ్యక్షులు దాసం శేషారావు,పెంటకోట మోహన్,కూటమి నాయకులు బద్ది రామారావు,అలమండ చలమయ్య,బస్సా మహాలక్ష్మి ప్రసాద్,గొంతిన సురేష్,మిరియాల శ్రీను,బొయ్రాబత్తుల గోవిందనాయుడు,తటవర్తి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.


# ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి చెల్లించాలి

- ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లు వేయాలి
- మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో వైసిపి నిరాహార దీక్ష





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 8:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో విద్యార్థులకు తీరని అన్యాయం చేసిందని మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ విమర్శించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులను కళాశాలల యాజమాన్యాలు పరీక్షలు రాయనివ్వక పోవడంతో మనస్తాపానికి గురైన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. విద్యార్థుల ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు. వైసిపి అధిష్టానం ఆదేశాల మేరకు మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో డిఎస్సీ కుంభకోణం పై సీబీఐ విచారణ జరపాలని, డిఎస్సీ లీకేజీ పై బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేయాలని, ఫీజు రీయింబ ర్స్మెంట్ బకాయలు చెల్లించాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్లను వేయాలని శనివారం మోరంపూడి జంక్షన్ ఫ్లైఓవర్ వద్ద రిలే నిరహార దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా మార్గాని భరత్ మాట్లాడుతూ, గత రెండేళ్లుగా నిరుద్యోగులకు బకాయిపడ్డ నిరుద్యోగ భృతిని చెల్లించాలని డిమాండ్ చేసారు. విద్యా మంత్రి లోకేష్ రాజీనామా చేసే వరకు వైసిపి ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేసారు. మెడికో డాక్టర్ ప్రియాంక కేసులో నిందితులను అరెస్టు చేయడం లో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చారని ఆరోపించారు. రెండేళ్లుగా మోరంపూడి ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లు వేయకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. రౌతు సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయని ఆరోపించారు. ప్రతీ రోజు నేరాలు-ఘోరాలు జరుగుతున్నా ప్రభుత్వంలో స్పందన లేదన్నారు. ఈ దీక్షలలో వైసిపి నాయకులు మార్గాని నాగేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఏఐ వినియోగంలో విద్యార్థులు నైతిక ప్రమాణాలు పాటించాలి

టర్నిటిన్ దక్షిణాసియా కస్టమర్ సక్సెస్ మేనేజర్ అక్షయ్ ప్రసన్న



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 08:** కృత్రిమ మేధస్సు విస్తృతంగా వినియోగంలోకి వచ్చిన ప్రస్తుత కాలంలో పరిశోధకులు, విద్యార్థులు నైతిక ప్రమాణాలను పాటిస్తూ పరిశోధన, శాస్త్రీయ రచన కొనసాగించాలని టర్నిటిన్ దక్షిణాసియా కస్టమర్ సక్సెస్ మేనేజర్ అక్షయ్ ప్రసన్న సూచించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్, ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ ఆధ్వర్యంలో "ఏఐ యుగంలో అకడమిక్ ఇంటెగ్రిటీ నైతిక పరిశోధన మరియు శాస్త్రీయ రచనలో ఉత్తమ పద్ధతులు" అనే అంశంపై శనివారం ఆన్లైన్ వర్క్‌షాపు నిర్వహించారు. ముఖ్య అతిథి అక్షయ్ ప్రసన్న మాట్లాడుతూ పరిశోధనలో కృత్రిమ మేధస్సును సహాయక సాధనంగా బాధ్యతాయుతంగా వినియోగించాలని తెలిపారు. ఏఐ ద్వారా సమాచారాన్ని సేకరించినప్పటికీ, దాని ఖచ్చితత్వాన్ని పరిశోధకులు స్వయంగా నిర్ధారించుకోవడం ఎంతో ముఖ్యమని చెప్పారు. పరిశోధనలో ఇతరుల ఆలోచనలు, రచనలను తగిన మూలాలతో ప్రస్తావించకుండా వినియోగించడం వల్ల అకడమిక్ సమగ్రత దెబ్బతింటుందన్నారు.

ప్లేజరిజాన్ని నివారించడం, స్వీయ రచనకు ప్రాధాన్యత ఇవ్వడం, సరైన రీతిలో మూలాలను సూచించడం, పరిశోధనలో పారదర్శకతను పాటించడం ద్వారా నాణ్యమైన శాస్త్రీయ రచన సాధ్యమవుతుందని తెలిపారు. టర్నిటిన్ ద్వారా లభించే సిమిలారిటీ రిపోర్టును కేవలం ఒక శాతంగా కాకుండా, దాని వెనుక ఉన్న సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషించి, అవసరమైన చోట రచనలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత ఏఐ యుగంలో పరిశోధకులు సాంకేతికతను దుర్వినియోగం చేయకుండా, పరిశోధన నైతికతకు అనుగుణంగా వినియోగించినప్పుడే శాస్త్రీయ పరిశోధనకు మరింత విశ్వసనీయత లభిస్తుందన్నారు. అసలైన ఆలోచనలు, స్వతంత్ర పరిశోధన, బాధ్యతాయుతమైన రచనా విధానాలు భవిష్యత్ పరిశోధనకు బలమైన పునాదులుగా నిలుస్తాయని వివరించారు. అనంతరం విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్, ఆచార్యులు డాక్టర్ సుదర్శన్ ధ్రువ, డాక్టర్ సురేంద్ర, డాక్టర్ సుశాంత్ కుమార్ బెహరా, అసిస్టెంట్ లైబ్రేరియన్ కమల మహంతి, సూపరింటెండెంట్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐడీఏ ఖేలోత్సవ్--2026లో పాల్గొన్న దంత వైద్యులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 8:** రూరల్ నియోజకవర్గం కవలగొయ్యి గ్రామంలో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడీఏ) నగర శాఖ ఆధ్వర్యంలో, ఐడీఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ, మహిళా డెంటల్ కౌన్సిల్ సహకారంతో ఐడీఏ ఖేలోత్సవ్--2026 క్రీడా వేడుకలు నిర్వహించారు.

ఫ్యూచర్ కిడ్స్ గ్లోబల్ స్కూల్, బొప్పన ప్లేయింగ్ అరేనా, క్వాడ్ జోన్ షటి ల్ బాల్ కోర్ట్స్‌లో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 12 ఐడీఏ శాఖలకు చెందిన సుమారు 280 మంది దంత వైద్యులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్, టెన్నికాయిట్, పికిల్‌బాల్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడా పోటీల్లో దంత వైద్యులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడల ద్వారా వైద్యుల్లో స్నేహభావం, ఐక్యత, పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమానికి టీడీపీ, ఆరోగ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవిరామ్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి ఖేలోత్సవ్--2026ను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

ఈ సందర్భంగా డా. రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ, నిత్యం వైద్య సేవల్లో బిజీగా ఉండే దంత వైద్యులు శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐడీఏ రాష్ట్ర అధ్యక్షులు డా. యు. వెంకట రాజు చౌదరి, రాష్ట్ర కార్యదర్శి డా. అజయ్ బెనర్జీ, ఉమెన్ డెంటల్ కౌన్సిల్ కో--చైర్‌పర్సన్ డా. యు. శిరీష, ఐడీఏ నగర అధ్యక్షులు డా. జి. చరణ్ తేజ, కార్యదర్శి డా. ఎం. పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ సౌత్ జోన్--1 బాలికల ఫుట్‌బాల్ విజేతలకు ఎంపీ శుభాకాంక్షలు




**రాజమహేంద్రవరం,పెన్ పవర్ , ఆగస్టు 8:** దివాన్ చెరువు శ్రీ ప్రకాశ్ విద్యా నికేతన్ స్కూల్ లో నిర్వహించిన సి బి ఎస్ ఈ సౌత్ జోన్--1 బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎంపీ పురందరేశ్వరి పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ లో తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి 1,000 మందికి పైగా బాలికలు అండర్--14, అండర్--17, అండర్--19 విభాగాల్లో పోటీల్లో పాల్గొన్నారు.

క్రీడలు బాలికల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, పట్టుదల పెంపొందించ డంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. ఇలాంటి వేదికలు యువ క్రీడాకారిణుల్లో ప్రతిభను వెలికితీసి, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తాయన్నారు.

మూడు విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారిణులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి





**ప్రత్యామ్నాయ పంటలతో సాగు నష్టాలను అధిగమించాలి**

**మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ**

**గంగవరం, పెన్ పవర్ ఆగస్టు 08:** వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి, పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో మార్పులు చేసుకోవాలని మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు సాగు వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల కలిగే నష్టాలను అధిగమించవచ్చని ఆమె అన్నారు. గంగవరం మండలం ఆముదాలబంధ గ్రామంలో శనివారం అగ్రికల్చర్ అసిస్టెంట్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతన్నా... మీ కోసం" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, పంటల బీమా, కొత్త ఎరువుల విధానం, ప్రకృతి వ్యవసాయ సాగు తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.రైతులు కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా, స్థానిక వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గే పరిస్థితుల్లో నీటి వినియోగాన్ని తగ్గించే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా పంట దిగుబడులను కాపాడుకోవచ్చని అన్నారు.రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పంటల బీమా, వ్యవసాయ సంబంధిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు భూమి సారాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సమాచారాన్ని గ్రామస్థాయిలోనే అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల సిబ్బంది రైతులకు ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, పంటల బీమా, కొత్త ఎరువుల విధానం, ప్రకృతి వ్యవసాయ సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రైతులకు అందుతున్న వ్యవసాయ సమాచారం, సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్ ఆధ్వర్యంలో పాత రామవరం శరభవరం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ తక్కువ ఖర్చు ఎక్కువ దిగుబడులకు తీసుకోవలసిన చర్యలపై రైతులకు వివరించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాల గురించి రైతులకు వివరించారు .ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజం వెంకటేశ్వర్లు దొర, కుంజం కృష్ణమూర్తి, వెంకన్న దొర, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది శ్రీనివాస్, దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవలు.










**వెంకన్న సేవలోఎమ్మెల్యే బొలిశెట్టి -**

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఆగస్టు 08:** తాడేపల్లిగూడెం మండలం, కుంచనపల్లి గ్రామం ద్వారకానగర్ లో శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలను శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఈ పవిత్రోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి చందనంతో అలంకరణ చేశారు. ఆలయ కమిటీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న తిరుపతి, పెద్ద తిరుపతికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్న అనుభూతి ఈ ఆలయం లో కలుగుతుందని అన్నారు.

భగవంతుడు ఎక్కడో లేడని, ప్రతి మనిషిలోనూ ఉన్నాడనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.మనం చేసే ప్రతి మంచి పనిని భగవంతుని ప్రతిరూపంగా భావించాలని, అదే విధంగా చేసే చెడు పనులను కూడా భగవంతుడు గమనిస్తాడనే విషయాన్ని గుర్తించి నడుచుకోవాలని సూచించారు.హిందూ ధర్మాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.చిన్న తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని ఇక్కడికి తీసుకొచ్చి పవిత్ర కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించే అవకాశం కల్పించడం తాడేపల్లిగూడెం ప్రజలకు మహాభాగ్యమని పేర్కొన్నారు. ఎన్ని కష్టాలు, అనారోగ్య పరిస్థితులు, కరువు వచ్చినా తాడేపల్లిగూడెం ప్రజలకు భగవంతుని ఆశీస్సులు ఉన్నాయని అన్నారు.కరోనా సమయంలో కూడా భగవంతుడు మనతో ఉండి మనల్ని నడిపించాడనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. ఇలాంటి దేవాలయాల ద్వారా భారతీయ సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి,నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు

# తీసుకోవాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి







**తాడేపల్లిగూడెం,పెన్ పవర్. ఆగస్టు 08:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ వద్ద వెజ్జు ఫౌండేషన్ అధ్యక్షులు వెజ్జు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆశ్రం హాస్పిటల్ - ఏలూరు, హెల్ప్ హాస్పిటల్స్ - విజయవాడ వారి సహకారంతో నిర్వహించిన ఈ వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఖరీదైన వైద్య పరీక్షలను ఉచితంగా అందించేందుకు మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం వైద్య పరీక్షలు, చికిత్సలు సామాన్యులకు భారంగా మారాయని తెలిపారు. కొన్ని రకాల పరీక్షలకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని, ఇలాంటి సమయంలో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ పేదలకు ఎంతో ఉపయోగకరమన్నారు.

క్యాన్సర్ వంటి వ్యాధులను తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. క్యాన్సర్ పరీక్షలకు అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా ఉచితంగా పరీక్షలు నిర్వహించేలా వైద్య శిబిరం ఏర్పాటు చేశారని ఈ అవకాశాన్ని పేదలు వినియోగించుకోవాలని అన్నారు. ప్రస్తుతం కల్తీ ఆహారం, ప్లాస్టిక్ వినియోగం వంటి కారణాలతో అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు సైతం వివిధ వ్యాధుల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, కల్తీ ఆహారానికి దూరంగా ఉండాలని సూచించారు. వ్యాధి వచ్చిన తర్వాత వైద్యం చేయించుకోవడం కంటే,వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. గోదావరి జలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మురుగునీరు, చెత్త కారణంగా నీటి వనరులు కలుషితం కాకుండా ప్రజలు సహకరించాలని కోరారు. నీటిని శుద్ధి చేసే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలన్నారు.

మెగా వైద్య శిబిరంలో ఇ.సి. జి.తో పాటు చెవి, ముక్కు, గొంతు తదితర వైద్య పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేయడం పట్ల ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. పేదలకు అందుబాటులో వైద్య సేవలు అందించే ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు, వైద్యులు, సేవా సంస్థల ప్రతినిధులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఆగస్టు 08:**యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం మండలం, అల్లంపురం గ్రామంలో టిబిఆర్ సైనిక స్కూల్లోశనివారం వికసిత భారత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన నిషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యసన విముక్తి ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ భవిష్యత్తుకు యువతే ఆధారమని ఎమ్మెల్యే అన్నారు.యువతకు సరైన దిశానిర్దేశం, ఆత్మవిశ్వాసం, సానుకూల జీవన విలువలు అందించడం అందరి సమిష్టి బాధ్యత అని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, విలువలతో కూడిన విద్య, ఆధ్యాత్మిక చైతన్యంతోనే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించగలమన్నారు.

బాల్యం నుంచే మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో బ్రహ్మకుమారీస్ చేపట్టిన అవగాహన కార్యక్రమాలను అభినందించారు. ఒక విద్యార్థి చెడిపోతే ఆ కుటుంబం మొత్తం నష్టపోతుందని, అదే విద్యార్థి మంచి మార్గంలో నడిస్తే కుటుంబానికి వెలుగుగా మారుతాడని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు అవసరాలు తీర్చడంతో పాటు వారి చదువు, ప్రవర్తన, స్నేహితులపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ఈ వయసులో స్నేహితుల ప్రభావం పిల్లలపై ఎక్కువగా ఉంటుందని, తల్లిదండ్రులు నిరంతరం పిల్లలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఉపయోగకరంగా ఉంటుందని, దుర్వినియోగం చేస్తే పిల్లల జీవితాలు చెడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. గంజాయి విక్రయాలు, వినియోగంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. గంజాయి విక్రయించే వారి సమాచారం అందించే వారికి రూ.10 వేల నగదు బహుమతి అందిస్తామని అన్నారు.సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, గంజాయి విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కొంతమూరు గ్రామంలో దగా డీఎస్సీ పై రిలే నిరాహార దీక్షలు





**రాజమహేంద్రవరం పెన్ పవర్ ఆగస్టు 8:** రూరల్ నియోజకవర్గం కొంతమూరు గ్రామంలో ఆధ్వర్యంలో దగా డి ఎస్ సి రిలే నిరాహార దీక్షలు శనివారం కొనసాగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ,మెరిట్ లిస్ట్‌ను పక్కన పెట్టి రేట్ లిస్ట్‌తో అనర్హులకు ఉద్యోగాలను కట్టబెట్టినందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు . రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పేరోజు అతి చేరువలో ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ అలీ, చెరుకూరి సత్యనారాయణ,మాజీ సర్పంచ్ అత్తిలి భీమశంకరం, ఉప్పులూరి సత్యనారా యణ, గిరిజాల బాబు, నక్కా రాజబాబు, యదాల స్టాలిన్, బొప్పన సుబ్బారావు, పడాల రాఘవ రెడ్డి, అంగాథ సత్యప్రియ, పెయ్యాల రాజేష్, చాప రాజా, తాటికొండ విష్ణు, పరిమి దుర్గారావు, వాకాపల్లి సుదర్శన్, చోల్లంగి సత్యగిరి, నల్లమిల్లి సుబ్బారావు, సింహాద్రి రామలక్ష్మి, వెలగల కళ్యాణి, పట్టపగలు వెంకటలక్ష్మి, చిట్టూమూరి ఝూన్సీ,వాసంశెట్టి శ్రీను,దాసరి ధర్మ, ఆకుల సుధాకర్, గొర్రెల రమణ, శ్రీను, షేక్ బాజీ, షేక్ మౌలాలి, ఇమానుల్లా కురేషి,ఆచంట కళ్యాణ్,ముచ్చు నాగమణి,ముజ్జు,పిల్లా శ్రీను,పిల్లా సూర్యచంద్ర రావు,మేజిక్ బాషా, ముస్తఫా,దుర్గ ప్రసాద్, సుందరపల్లి అనిల్,ఉల్లింగి నవీన్,గబ్రియేలు,యెజ్జు , షేక్ పేంటు, షేక్ సత్తార్, ఎరుబండి గుమ్మడి చందు,ఆరిగేల హరీష్,చిట్టూరి వెంకట్రావు,కల్లూరి చైతూ, దొడ్డి సతీష్,చిన్న బాబు,దాకే శ్రీను,సంగీత రవితేజ,ఏనుముల త్యాగరాజు,సర్కార్ రామకృష్ణ,కాకులపాటి కుమార్,జక్కా చందు తదితరులు పాల్గొన్నారు.

## రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ అవకతవకలపై 3వరోజు రిలే నిరాహారదీక్ష.

పోలీస్ ఐలాండ్ కూడలి వద్ద పెద్దఎత్తున రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 08:**రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ అవకతవకలపై 3వరోజు రిలే నిరాహారదీక్ష. నిర్వహించారు.

పోలీస్ ఐలాండ్ కూడలి వద్ద పెద్దఎత్తున రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు.

ఈ సందర్భంగ వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ

డీఎస్సీ నియామకాలలో భారీ అక్రమాలు, అవకతవకలు జరిగాయి.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు మంత్రి గా ఉండే హక్కు లేదు. రాజీనామా వెంటనే చేయాలి.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేయాలి.

డీఎస్సీ ప్రక్రియలో పారదర్శకత లోపించి, వేలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడంపై ఈ కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

ఎన్నికల ముందు ప్రతి నిరుద్యోగికి నెలకు ?3,000 ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు రూపాయి కూడా విదారించకుండా యువతను దారుణంగా మోసం చేశారు.

అమలుకాని నిరుద్యోగ భృతిపై సమాధానం చెప్పాలి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో విఫలం అయింది. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కింద చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు, కళాశాల యాజమాన్యాల పరిస్థితి త్రిశంకు స్వర్గంలో పడింది.

విద్యార్థుల సంక్షేమాన్ని, యువత ఉద్యోగ అవకాశాలను గాలికొదిలేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ పేరుతో నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి 1500, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ వంటి అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించింది.

ప్రజల సమస్యలు కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాటం చేస్తుంది. వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తాం.

## మెడికోలను కారుతో డీ కొట్టిన కేసులో నిందితులకు రిమాండ్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 8:**

ఇటీవల ప్రసాదాదిత్య మాల్ వద్ద బైక్‌పై వెళ్తున్న మెడికోలను కారుతో డీ కొట్టి తీవ్రంగా గాయపరిచిన కేసులో ప్రకాష్‌నగర్ పోలీసులు కీలక సాక్ష్యాలను సేకరించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసారు. నగరం లోని 2వ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు.

న్యాయస్థానం ఇద్దరు నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించింది. అనంతరం వారిని సెంట్రల్ జైలుకు తరలించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ కేసులో తదుపరి దర్యాప్తును సమగ్రంగా నిర్వహించి చార్జిషీటు వేసి నిందితులకు శిక్ష పడేటట్లు చేయడానికి పోలీసు అధికారులు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంప్రదింపులు జరుపుతున్నారు.

## నీడనిచ్చిన చెట్లకు నిష్కారణ శిక్ష..హరితవనం హత్య





గోకవరం-కొత్తపల్లి రోడ్డులో దారుణం.

**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 08:--**రోడ్డు విస్తరణ కాదు..... వాళ్లకు అడ్డుగా రోడ్డుపై ఉన్నాయనే కారణం తో తూర్పుగోదావరిజిల్లా గోకవరం మండలం లో ప్రకృతిపై దాడి జరిగింది. గోకవరం నుండి కొత్తపల్లి వెళ్లే ప్రధాన రహదారి వెంబడి దశాబ్దాలుగా నిలిచిన సుమారు 70 నుండి 80 సంవత్సరాల వయస్సు కలిగిన పెద్ద వృక్షాలను అధికారులనుండి ఎలాంటి అనుమతులు లేకుండా నరికివేస్తున్నారు.

అడ్డుగా ఉన్నాయా?:--

ఈ రోడ్డులో ఎలాంటి విస్తరణ పనులు జరగడం లేదు. కేవలం కొమ్మలు అడ్డంగా ఉన్నాయి అనే సాకుతో రోడ్లు భవనాలశాఖలో ఉన్నచెట్ల (హరితవనం) పై గొడ్డలి వేయిస్తున్నారు.శనివారం ఆదివారం సెలవు దినాలు కావడంతో కలప అక్రమ వ్యాపారులు యంత్రాలతో చెట్లను నరికి రోడ్డు పక్కన పడేస్తు అక్రమ మార్గంలో తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

చట్టాన్ని గాలికొదిలారా?

ఏ ఒక్క చెట్టును నరకాలన్నా అటవీ శాఖ నుండి అనుమతి తప్పనిసరి. ఎన్ ఓ సి లేకుండా, స్థానిక ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ఈ నరికివేత జరుగుతోంది.ఇది అటవీసంరక్షణచట్టం యాక్ట్ 1980 మరియు ఏపీ ట్రీ ప్రొటెక్షన్ యాక్ట్ లు దర్జాగా ఉల్లంఘిస్తున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రజల ఆవేదన

ఎండలో ప్రయాణికులకు నీడ ఇచ్చేవి ఈ చెట్లు. పక్షులకు నిలయాలు. ఇవి అడ్డుగా ఉన్నాయని నరుకుతారా? 70 ఏళ్లుగా మమ్మల్ని కాపాడిన చెట్లను ఈరోజు మేము కాపాడలేకపోతున్నాం" అని స్థానికులు కన్నీరు పెట్టుకుంటున్నారు.ఈ వ్యవహారం లో రోడ్లు భవనాల శాఖ ప్రధాన పాత్ర పోషిస్తుండగా, అనుమతి ఇవ్వకుండా నరికివేత జరుగుతుంది అంటే సంబంధిత ముఖ్యమైన మూడు శాఖలు స్పందించి చర్యలు తీసుకోవాలి పలువురు వన సంరక్షణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.పర్యావరణవేత్తలు మరియు స్థానికులు వెంటనే నరికివేతను ఆపాలని, బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, నరికిన ప్రతి చెట్టుకు 10 రెట్లు మొక్కలు నాటించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ విషయమై రోడ్లు భవనాల శాఖ అధికారులను అటవీశాఖ అధికారులను వివరణ కోరేందుకు ఫోన్ లైన్ లో ప్రయత్నించగా వారు స్పందించలేదు.

ఈ క్రింది వాక్యాన్ని రౌండ్ గ్రీన్ కలర్ బాక్స్ పెట్టి అందులో పెట్టండి సార్ ప్లీజ్....

"హరితవనం హత్య" అంటే ఏంటి..?

ఒక 70 ఏళ్ల చెట్టు ఒక్క సంవత్సర కాలంలో 20 మందికి బ్రతకడానికి సరిపడా ఆక్సిజన్ ఇస్తుంది. 1000 లీటర్ల నీటిని నేలలోకి ఇంకిస్తుంది. అలాంటి 01 చెట్లను నరకడం అంటే 10,00 మంది ఊపిరిని చంపడమే. దీన్నే "హరితవనం హత్య" అంటారని అంతటి ప్రాముఖ్యత కలిగిన వృక్ష సంపదను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత మనపై ఉందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన వి వి రామకృష్ణ అంటున్నారు.

(ఈ పైన హరితవనం హత్య అంటే ఏమిటి అనే వాక్య వివరణను రౌండ్ గ్రీన్ కలర్ బాక్స్ పెట్టి అందులో పెట్టండి సార్ ప్లీజ్....)

## పేసెంట్లకు అందిస్తున్న భోజనాన్ని రుచిన సూపర్డెంట్ డాక్టర్ ఎల్ రామలక్ష్మి.



**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 08:-** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హాస్పటల్ లో ఉన్న రోగులకు చక్కని ఆహారాన్ని అందించమని చెబుతుందని దానికి సరిపడా నిధులు కూడా కేటాయిస్తుందని అలాంటి పరిస్థితులు పేషెంట్లు చక్కని ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతంగా హాస్పటల్ నుంచి తిరిగి వెళ్లాలని అదేవిధంగా ఆహార విషయంలో నాణ్యత రాఖీ లేకుండా ఉండాలని గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి) సూపర్డెంట్ డాక్టర్ ఎల్ రామలక్ష్మి అన్నారు. శనివారం పేషెంట్లకు అందిస్తున్న భోజనాలను ఆమె స్వయంగా తీసుకుని రుచి చూసి పరిశీలించారు. నాణ్యత విషయంలో మంచిగానే ఉందని ఇలానే ప్రతిరోజు ఉండాలని ఎక్కువ ఆకు కూరలకు ప్రాధాన్యత ఇవ్వాలని కూరగాయలు ఆకు కూరలు ఎప్పటికప్పుడు ఫ్రెష్ గా ఉన్నావు మాత్రమే కొని వంట చేయాలని మరిన్ని సూచనలు చేశారు. భోజనాన్ని పరిశీలించిన వారిలో హాస్పిటల్ హెడ్ నర్స్ విమలకుమారి కూడా ఉన్నారు.

## వడ్డిగూడెంగిరిజనేతరులందరికీ,ఒకేచోట స్థలాలు ఇవ్వాలి.



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.8**

మండలంలోనివడ్డిగూడెం,సాయిబాబాగుడిప్రాగణంలోశనివారంగ్రామస్థులుగృహాలస్థలాలు కొరకుసమావేశంనిర్వహించారు.గ్రామస్థులు మాట్లాడుతూమాగ్రామంలో,మాగ్రామస్తులకు ఎటువంటిగ్రామసభ నిర్వహించకుండామావడ్డిగూడెంగ్రామస్తులకు,కొత్తపల్లిపునరావాసంస్థలం అని,అధికారులునిర్ణయించారని,తెలిపారు.మాగ్రామస్తులకుకొత్తపల్లిపునరావాసంస్థలానికి,వెళ్ళటానికిఇష్టంపడడంలేదు.గతంలోపర్యటనకువచ్చిన,రాష్ట్రముఖ్యమంత్రి,నారాచంద్రబాబునాయుడు ఇటీవలవరదబాధితులను పరామర్శించడానికి,రేఖపల్లి,వచ్చినప్పుడుగిరిజనేతరులందరికీ,ఒకే దగ్గర పునరావాసంఏర్పాటు చేస్తామన్నారు.ఇప్పుడుఅధికారులుమాఒక గ్రామప్రజలనువేరే చోటకుతరలించడానికి(కొత్తపల్లి)కుప్రయత్నాలుచేస్తున్నారు.మాగ్రామ స్తులకుకొత్తపల్లి,పునరావాసం,స్థలాలకువెళ్ళటకు ఇ ష్టపడడం లేదు.ఇకనైనాప్రభుత్వఅధికారులు,స్పందించి, వడ్డిగూడెంగిరిజనేతరులందరికీ,ఒకేదగ్గర,పునరావాసం కల్పించాలని,కోరుతున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## 2026 స్టేట్ మీట్ కు లూథెరన్ హైస్కూల్ విద్యార్థి ముప్పిడి ప్రసాద్.





**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 08**:-ఆంధ్ర ప్రదేశ్ యువ క్రిడా ప్రతిభను వెలికితేసేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( సాప్ )ఆధ్వర్యంలో అమరావతి ఛాంపియన్షిప్ పోటీలు స్థానిక ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో జిల్లాస్థాయిలో జరిగాయి. రాజమహేంద్రవరం లూథరన్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ డి శ్రీకాంత్ శనివారం గోకవరంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పోటీలలో లూథెరన్ హైస్కూల్ విద్యార్థి ముప్పిడి ప్రసాద్ లాంగ జంప్ లో ప్రధమ స్థానం సాధించి స్టేట్ లెవెల్ లో జరిగే పోటీలకు అర్హత సాధించారని దీనిపట్ల పాఠశాల కరెస్పాండంట్
ఎం. ఐజియా, ప్రధానోపాధ్యాయురాలు ప్రియదర్శిని చక్కని నైపుణ్యతగా ఆటలలో మెలకువలను నేర్పుతున్న ఫిజికల్ డైరెక్టర్స్ డి శ్రీకాంత్ ఉ సువర్ణ కీ విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసారని అన్నారు.

## ఆదివాసీ చట్టాల జోలికొస్తే ఖబడ్దార్

- 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్‌పై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలి
- చింతూరులో విజయవంతమైన మన్యం బంద్, ఆదివాసీ హక్కుల పరిరక్షణకు భారీ ఆందోళన





**చింతూరు, పెన్ పవర్ ఆగస్టు 8:** ఆదివాసీలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులు, ఏజెన్సీ ప్రాంత చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్వహించిన మన్యం బంద్ చింతూరు మండలంలో విజయవంతమైంది. చింతూరు, లక్కవరం, ఏడుగురాళ్లపల్లి తదితర కేంద్రాల్లో ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ హామీని అమలు చేయాలని, 1/70 చట్టాన్ని పటిష్టంగా రక్షించాలని, పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. 1/70 చట్టం సవరణకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ఆదివాసీలకు అనుకూలంగా ప్రభుత్వం కౌంటర్ రివ్యూ పిటిషన్ దాఖలు చేసి తమ వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక జడ్పీటీసీ చిచ్చుడం మురళి, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్, ఆదివాసీ న్యాయవాది మడివి రవితేజ మాట్లాడుతూ. రాజ్యాంగంలోని ఐదో, ఆరో షెడ్యూళ్ల ద్వారా ఆదివాసీలకు కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఖనిజ సంపద, సహజ వనరులను ఆదివాసీల ప్రయోజనాలకు విరుద్ధంగా ఇతరులకు కట్టబెట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలి ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్‌కు సంబంధించిన జీవో నంబర్ 3 కీలకంగా ఉండేదని నాయకులు పేర్కొన్నారు. జీవో నంబర్ 3 రద్దు కావడంతో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ యువత ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఆదివాసీలకు అనుకూలంగా ప్రభుత్వం న్యాయపరమైన చర్యలు తీసుకుని రిజర్వేషన్ హక్కులను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని కోరారు. 1/70 చట్టానికి రక్షణ కల్పించాలి ఆదివాసీల భూములు, హక్కులు, జీవన విధానానికి రక్షణగా ఉన్న 1/70 చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపరచరాదని నాయకులు స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని సవరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఆదివాసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల తరఫున బలమైన న్యాయపోరాటం చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసీ చట్టాలను సవరించి మా హక్కులను హరించాలని చూస్తే ఖబడ్దార్. ఆదివాసీల సహనాన్ని పరీక్షిస్తే సహించేది లేదు. అవసరమైతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్, దళిత సంఘం రాష్ట్ర నాయకులు రవీందర్, గిరిజన సంఘం నాయకులు మొట్టం రాజయ్య, కారం నాగేష్, ఎంపీటీసీ వేకా రాజ్‌కుమార్, కారం సుబ్బారావు, పొడియం లక్ష్మణ్, మడకం చిన్నయ్య, కలముల మల్లేష్, మల్లం సుబ్బమ్మ, సవలం కన్నయ్య, సవలం ధరయ్య, సోడే రాములమ్మ, మడకం శారద, సోడా చిన్నమ్మి, భూసం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులుశ్రమదానంద్వారా రహదారినిర్మాణం



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.8**
మండలంలోనిగుర్రంపేటగ్రామానికిచెందినగ్రామస్తులందరూ,శనివారంఐకమత్యంతోస్వచ్ఛందంగా శ్రమదానంద్వారారహదారిని,నిర్మించారు.గత 70 సంవత్సరాలుగాగుర్రంపేట పరిధిలోని రహదారికు సిసిరహదారి,బీటీ రహదారి,నిర్మించలేకపోవడంతో ఎన్నోసార్లు,ప్రభుత్వానికి,పంచాయతీఅధికారులకు మట్నరపెట్టుకున్నా,పలితంలేకుండాపోయిందని,గ్రామ స్తులుఆరోపించారు. పాలకులు,అధికారులనిర్లక్ష్యం కారణంగారహదారిలేకపోవడంతోఎదురవుతున్న తీవ్రఇబ్బందులనుతట్టుకోలేక,సరిహద్దు ప్రాంతంలోని రహదారినుగ్రామస్తులు స్వయంగానిర్మాణంచేపట్టారు. రహదారికుఅడ్డంగా ఉన్నతాటి చెట్లను విద్యుత్తురం పాలు,సహాయంతోతొలగించి,రహదారిపైఉన్నగుంతలనుమట్టితోపూడ్చారు. 108 అంబులెన్స్,వారురహదారి,అధ్వానంగాఉందనేకారణంగాఅత్యవసరసమ యాల్లో108అంబులెన్స్ సిబ్బంది.రావడానికినిరాకరిస్తున్నారని,గ్రామస్తులుఆవేదనవ్యక్తంచేశారు.సరైనరవాణాసదుపాయంలేకగర్భిణులు,అత్యవసర,సమయలోవైద్యంఅందక,రోగులుతీవ్రమైననరకయాతన,పడుతున్నారని,గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇకనైనాసంబంధితఅధికారులు,తక్షణమే స్పందించి,గుర్రంపేటగ్రామానికి పక్కా బీటీ లేదా సిసిరహదారిను,మంజూరుచేసి,నిర్మించా లని,గ్రామస్తులుకోరుతున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సమాజంలోని సమస్యలను సవాళ్లుగా స్వీకరించి వాటికి పరిష్కారం చూపించగలిగితే భారత భవిష్యత్తును శాసించగలరు.





- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధు మూర్తి.
- ఘనంగా శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 08:**తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో 2025-26 వ సంవత్సరంలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని ఇంజనీరింగ్ పట్టభద్రులుగా అర్హత సాధించిన విద్యార్థులకు డిగ్రీ పట్టాను ప్రదానం చేసే కార్యక్రమంలో భాగంగా నిర్వహించే గ్రాడ్యుయేషన్ డేలివేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అటానమస్ హోదా సాధించిన తరువాత జరుగుతున్న 5వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తి చేతుల మీదుగా విద్యార్థులు తమ డిగ్రీ పట్టాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మధుమూర్తి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉండడమే కాకుండా రాష్ట్రంలోనే మంచి పేరు ఉన్న శ్రీ వాసవి లాంటి కళాశాల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులుగా మీరు నాలుగేళ్లు కష్టపడి సంపాదించిన డిగ్రీ మీకు ఒక మంచి భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందని అయితే సాంకేతిక నిపుణులుగా తయారయిన మీరు వినూత్నంగా ఆలోచించగలిగే సామర్థ్యంతో సమాజంలో జరుగుతున్న విషయాల పట్ల అవగాహన కలిగి ఉండి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సవాళ్లుగా తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలా చేయడం వల్ల మీకు మీరే స్వతంత్రంగా ఒక సంస్థను ఏర్పాటు చేయ గలిగే స్థాయికి చేరుకుని మరో నలుగురికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోగలరన్నారు. ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ , అనుక్షణం మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, క్వాంటమ్ కప్యూటింగ్, బయో టెక్నాలజీ తదితర ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెడితే అద్భుతాలు చేయగలరని సూచించారు. మీలాంటి భావి ఇంజనీర్ల చేతుల్లోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం కొత్త సిలబస్ ను రూపొందించి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. అనంతరం కళాశాల ఉత్తమ విద్యార్థిగా ఎంపికైన రాపర్ల ప్రసన్న కుమార్ కు బంగారు పతకాన్ని ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అలాగే వివిధ విభాగాలలో ప్రధమ స్థానంలో నిలిచి రోల్ ఆఫ్ హానర్ సాధించిన విద్యార్థులు సివిల్ నుండి నేతల తేజస్వి, ఈ ఈ ఈ నుండి కుమారి నూలి వాసవి నాగ శ్రీ వర్షిణి , మెకానికల్ నుండి చిక్కల విజయ్ కుమార్ , ఈసీఈ నుండి కుమారి రత్నాల పాప, ఈ సి టి నుండి కుమార మానేపల్లి అక్షయ, సిఎస్సి నుండి కుమారి తరగల్ల అఖిల స్వాతి, సి ఎస్ టి నుండి కుమారి యు. సుప్రియ, ఏఐఎంఎల్ నుండి కుమారి బండి పూర్ణ శ్రీ శైలజ. సి ఏ ఏ నుండి ఒదూరి శ్రీనివాస్, ఎంబీఏ నుండి అచ్యుత చంద్రికలకు బంగారు పతకాలను అందజేశారు. గౌరవ అతిథులుగా హాజరయిన ఏ ఎస్ ఎం టెక్నాలజీస్ లిమిటెడ్ ఎండి మరియు సీఈవో రబీశ్రీ శ్రీకాంతన్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అఖిల్ రబీశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిగత సామర్థ్యం ఒక్కటే పారిశ్రామిక సంస్థలు చూడవని వారు చేసే పనిలో సమిష్టి కృషి ఎంత ఉంది, ఎలా ఉంది అనేది కూడా చూస్తామన్నారు. మీరు సాధించిన డిగ్రీలు కేవలం మీకు అవకాశాలు మాత్రమే కల్పిస్తాయని కానీ మిమ్మల్ని మీరు నిరూపించుకోవాలంటే నిత్యం నేర్చుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇప్పుడు అందరూ భయపడుతున్న విధంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వల్ల అవకాశాలు తగ్గిపోవని మీరు ఏ రంగంలో ఉన్న దానిలో విజ్ఞానంతో పాటు విలువలు కూడా ముఖ్యమని వాటిని నిలబెట్టుకోగలిగేతే మీరు ఎక్కడైనా విజయం సాధించగలరన్నారు. కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు తదితరులు ప్రసంగించారు. కళాశాల పాలక వర్గ సభ్యులు, డీన్లు, వివిధ విభాగాల అధిపతులు డిగ్రీ పట్టాలను అందుకోవడానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో జాతీయ రహదారుల ప్రణాళిక పై ప్రత్యేక అతిథి ఉపన్యాసం



**గండేపల్లి, పెన్ పవర్, ఆగస్టు,08:**గండేపల్లి మండలం సూరంపాలెం
ఆదిత్య యూనివర్సిటీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో “జాతీయ రహదారి ప్రాజెక్ట్ ప్రణాళికలో ఆచరణాత్మక అంశాలు: భూసేకరణ, జ్యామితీయ రూపకల్పన మరియు ఐ.ఆర్.సి ప్రమాణాలు” అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్స్ ఉ బిల్డింగ్ శాఖ, రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎర్. ఎల్. ఎస్. సుబ్రహ్మణ్యం, హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ రహదారుల ప్రణాళిక, భూసేకరణ విధానం, జ్యామితీయ రహదారి రూపకల్పన, పేవ్‌మెంట్ డిజైన్, ఐఆర్‌సీ ప్రమాణాలు, సూపర్ ఎలివేషన్, ట్రాన్సిషన్ కర్వ్, వెర్టికల్ అలైన్‌మెంట్ వంటి అంశాలను ప్రాయోగిక ఉదాహరణలతో వివరించి విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించారు.35 సంవత్సరాలు పైగా ప్రభుత్వ సేవలో విశిష్ట అనుభవం కలిగిన ఆయన, పరిశ్రమలోని వాస్తవ పరిస్థితులను విద్యార్థులకు వివరించడం ద్వారా సిద్ధాంతపరమైన జ్ఞానానికి మరియు ప్రాయోగిక అనుభవానికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేలా ఈ ఉపన్యాసం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమం విద్యార్థులలో హైవే ఇంజినీరింగ్‌పై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, భవిష్యత్‌లో నైపుణ్యంతో కూడిన సివిల్ ఇంజినీర్లుగా ఎదగడానికి ప్రేరణనిచ్చింది.ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. బి. రామ్మోహన్ రెడ్డి, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు మరియు బి.టెక్. మూడవ, నాలుగవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డా. చ. అజయ్ మరియు ఎ. నాగసాయి సమన్వయం చేశారు.

## మొరుకుర్తి వెంకన్న కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించిన తుమ్మలపల్లి రమేష్



**గండేపల్లి, పెన్ పవర్, ఆగస్టు, 08:** గండేపల్లి మండలం కె.గోపాలపురం గ్రామానికి చెందిన జనసేన పార్టీ జనసైనికుడు మొరుకుర్తి వెంకన్న ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు.

ఈ నేపథ్యంలో ఆయన స్వగృహంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకన్న చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

లిఅనంతరం జనసేన పార్టీ తరఫున వెంకన్న కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని తుమ్మలపల్లి రమేష్ అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ కోసం పనిచేసే ప్రతి జనసైనికుడి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. వెంకన్న మృతి పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో మేడిబోయిన శ్రీను, సూరంపాలెం బాలు,అరిగే వీరబాబు గొల్లవిల్లి కొండ, గోపాల దేవి వేమూలూరి తాతాజీ,సలాది కనకరాజు, మండపాక పాపన్నదోర,మొరుకుర్తి పెద్దిరాజు, మొరుకుర్తి సూర్యచంద్ర రావు, పైల వీరబాబు, కర్రి శివ తదితరులు స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు, వెంకన్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీలంక సిరీస్‌కు ముందు టీమిండియాకు మరో షాక్.. సాయి సుదర్శన్ దూరం!

- నంబర్-3 స్థానంపై టీమిండియాలో చర్చ
- వార్మప్‌లో సెంచరీతో రేసులోకి పడిక్కల్
- బుమ్రా, హర్షిత్ రాణా, నితీశ్, సుందర్ కూడా దూరం
- డబ్ల్యూటీసీ పాయింట్ల కోసం భారత్, శ్రీలంక పోరు
- 2027 డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో భారత్‌కు సిరీస్ కీలకం
- కీలక ఆటగాళ్లు లేకుండానే బరిలోకి భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంకతో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌కు ముందు టీమిండియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. బ్యాటర్ సాయి సుదర్శన్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో కీలకమైన నంబర్-3 స్థానంపై జట్టు మేనేజ్‌మెంట్ మరోసారి ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది.
టెస్టుల్లో సుదర్శన్ అరంగేట్రం చేసిన తర్వాత మూడో స్థానంలో భారత్ ప్రధాన ఎంపికగా మారాడు. అయితే ఆ స్థానాన్ని పూర్తిగా సుస్థిరం చేసుకోకముందే గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. ప్రస్తుతం జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌లో దేవదత్ పడిక్కల్ సెంచరీ చేయడంతో అతడికి మూడో స్థానంలో అవకాశం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.సుదర్శన్‌కు ముందు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ కూడా గాయాలతో అందుబాటులో లేరు. దీంతో శ్రీలంక పర్యటనకు భారత్ కీలక ఆటగాళ్లు లేకుండానే బరిలోకి దిగనుంది.సుదర్శన్ ఎంపిక సమయంలోనే అతడి ఫిట్‌నెస్‌పై సందేహాలు ఉన్నాయి. కాలి గాయం నుంచి కోలుకుంటున్న అతడికి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ రావాల్సి ఉంది. తాజాగా అతడు సిరీస్‌కు పూర్తిగా దూరమైనట్లు తేలింది.రెండు టెస్టుల సిరీస్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పరంగా భారత్‌కు కీలకం. ప్రస్తుతం భారత్ ఐదో స్థానంలో ఉంది. శ్రీలంక ఆరో స్థానంలో ఉంది. 2027 డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో ముందుకు వెళ్లాలంటే ఇరు జట్లకు ఈ సిరీస్‌లో పాయింట్లు కీలకం. సుదర్శన్ గైర్హాజరీతో భారత్ బ్యాటింగ్ కూర్పులో మార్పులు తప్పనిసరయ్యాయి. పడిక్కల్ సెంచరీ చేయడంతో నంబర్-3 స్థానానికి పోటీ ఆసక్తికరంగా మారింది. మరోవైపు కీలక బౌలర్లు దూరం కావడంతో శ్రీలంక సిరీస్ టీమిండియా బెంచ్ బలానికి పరీక్షగా మారనుంది.

## అయ్యో పాపం.. వెస్టిండీస్ వరల్డ్‌కప్ ఆశలపై నీళ్లు చల్లిన ఆఫ్ఘన్.. క్వాలిఫికేషన్ రేసులో మళ్లీ గందరగోళం!






**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ కప్ ట్రోఫీలు గెలిచిన దిగ్గజ చరిత్ర మాది అని చెప్పుకోవడం తప్ప, కనీసం టోర్నీకి నేరుగా అర్హత సాధిద్దాం అనే ఆలోచన వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకి అస్సలు ఉన్నట్లు కనిపించడం లేదు.. 2027 వన్డే వరల్డ్ కప్‌కు కనీసం ఈసారైనా క్వాలిఫైయర్స్ ఆడకుండా డైరెక్ట్‌గా వెళ్తారేమో అని ఫ్యాన్స్ ఆశపడితే.. మాకింత సీన్ లేదు బాస్ అని మళ్లీ పాత దారినే సెలక్ట్ చేసుకుంటున్నారు. ఐర్లాండ్‌పై ఆఫ్ఘనిస్తాన్ 92 రన్స్ తేడాతో గెలవడంతో, విండీస్ డైరెక్ట్ క్వాలిఫికేషన్ ఆశలు గాల్లో కలిసిపోయాయి. ఆతిథ్య దేశాలుగా దక్షిణాఫ్రికా, జింబాబ్వేలకు అప్పుడే నేరుగా బెర్త్‌లు ఖరారయ్యాయి. సెప్టెంబర్ 30, 2026 నాటికి ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-8లో ఉంటేనే డైరెక్ట్ ఎంట్రీ దక్కుతుంది. కానీ విండీస్ వీరులు మాత్రం ర్యాంకింగ్స్ అడుగున స్థిరపడటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.

**వరల్డ్ కప్ క్వాలిఫికేషన్‌లో విండీస్‌ది వింతైన రికార్డు:**

2019 వరల్డ్ కప్: డైరెక్ట్ ఎంట్రీ దక్కక క్వాలిఫైయర్స్ ఆడి అతికష్టం మీద టోర్నమెంట్లోకి వచ్చారు.

2023 వరల్డ్ కప్: క్వాలిఫైయర్స్ లో జింబాబ్వే, నెదర్లాండ్స్, స్కాట్లాండ్ చేతిలో దెబ్బతిని.. అసలు వరల్డ్ కప్‌కే రాకుండా టీవీల్లో మ్యాచ్‌లు చూడాల్సి వచ్చింది.

2027 వరల్డ్ కప్: సెప్టెంబర్ 30వ తేదీ నాటికి ఏమైనా అద్భుతం జరిగి ర్యాంకింగ్స్ పెరిగితే సరేసరి, లేదంటే హ్యాట్రిక్ బులెట్ లాగా మళ్లీ క్వాలిఫైయర్స్ ఆడటానికి విండీస్ సిద్ధం కావలసిందే.

**విండీస్ ఆశలపై నీళ్లు చల్లిన ఆఫ్ఘన్:**

న్యూజిలాండ్ చేతిలో సిరీస్ ఓటమితో విండీస్ స్థానం మరింత పాతాళానికి పడిపోగా, ఆఫ్ఘనిస్తాన్ మాత్రం వరుస విజయాలతో ముందుకు దూసుకుపోతుంది.

## క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.. ది హండ్రెడ్ లీగ్ నుంచి జెమీమా ఔట్!




**హైదరాబాద్ పెన్ పవర్:** ది హండ్రెడ్ ఉమెన్స్ టోర్నమెంట్‌లో అద్భుతమైన ఫామ్‌తో చెలరేగుతున్న భారత స్టార్ బ్యాటర్ జెమిమా రోడ్రిగ్స్ సదర్న్ బ్రేవ్ జట్టుకు దూరమైంది. హ్యామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా ఆమె టోర్నీలోని మిగిలిన మ్యాచ్‌ల నుంచి వైదొలిగినట్లు ఫ్రాంచైజీ ధృవీకరించింది. సదర్న్ బ్రేవ్ తరపున అత్యంత కీలక బ్యాటర్‌గా రాణిస్తున్న జెమిమా స్థానంలో ఆస్ట్రేలియాకు చెందిన చార్లీ నాట్ ను రీప్లేస్‌మెంట్‌గా తీసుకున్నారు. కాగా జెమిమా ఈ టోర్నీలో 6 మ్యాచ్‌ల్లో 35.75 సగటు, 131.19 స్ట్రైక్ రేట్‌తో 143 పరుగులు చేసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించింది.

**వరుసగా రెండుసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు:**

సదర్న్ బ్రేవ్ సాధించిన వరుస విజయాల్లో జెమిమా రోడ్రిక్స్ ఇన్నింగ్స్‌లు మ్యాచ్ విన్నర్లుగా నిలిచాయి. 36/3తో జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో జెమిమా 34 బంతుల్లో 42 పరుగులతో నాటౌట్‌గా నిలిచి సదర్న్ బ్రేవ్‌కు 5 వికెట్ల విజయాన్ని అందించింది. ఈ మ్యాచ్‌లో ఆమె ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికైంది. అలాగే ఆ తర్వాత మ్యాచ్‌లో 22 బంతుల్లోనే 32 రన్స్ (స్ట్రైక్ రేట్ 145.45) చేసి జట్టు 126 పరుగులు సాధించడంలో సహాయపడింది. ఆపై బ్రేవ్ ఒక్క పరుగు తేడాతో గెలవగా, జెమిమా వరుసగా రెండోసారి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును దక్కించుకుంది.

**సదర్న్ బ్రేవ్ ప్రస్తుత పరిస్థితి:**

మొదటి 5 మ్యాచ్‌లలో వరుస విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన సదర్న్ బ్రేవ్‌కు జెమిమా లేకపోవడం పెద్ద లోటే అని చెప్పాలి.. ఆగస్టు 3వ తేదీన వెల్ష్ ఫైర్‌తో జరిగిన మ్యాచ్‌లో 121/5 పరుగులు చేయగా, ప్రత్యర్థి జట్టు ఆఖరి బంతికి లక్ష్యాన్ని ఛేదించి 4 వికెట్ల తేడాతో ఓడించింది.

**ప్రధాన బ్యాటర్లు: లారా వోల్వార్ట్, మైయా బౌచియర్, లిజెల్ లీ.**

ప్రధాన బౌలర్లు: లారెన్ బెల్, ఇస్సీ వాంగ్, సారా గ్లెన్, సోఫీ మోలినెక్స్.

ఆగస్టు 8వ తేదీన, శనివారం సౌతాంప్టన్‌లోని రోజ్ బౌల్ వేదికగా మాంచెస్టర్ సూపర్ జెయింట్స్‌తో పెనాల్టిమేట్ లీగ్ మ్యాచ్‌లో బ్రేవ్ తలపడనుంది. జెమిమా లేని లోటును చార్లీ నాట్ ఏ మేరకు భర్తీ చేస్తుందో చూడాలి మరీ.



**'ఇస్మార్ట్' బ్యూటీ నాభా నటేష్: కెరీర్ విశేషాలు ఽ రాబోయే చిత్రాలు**

## చిక్ కేఫే స్టైల్‌లో పూజా హెగ్డే గ్లామర్ షో.. యెల్లో డ్రెస్ హైలైట్!



బుట్టబొమ్మ పూజా హెగ్డే మరోసారి తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. విదేశీ వీధుల్లో, ఒక వినూత్నమైన కేఫే బ్యాక్‌డ్రాప్‌లో దిగిన ఆమె లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. పసుపు రంగు బాడీకాన్ డ్రెస్‌లో తన స్టైలిష్ లుక్స్‌తో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతున్నారు. క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ షేర్ చేసిన ఈ గ్లామరస్ పిక్స్ అభిమానులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫొటోషూట్ విశేషాలు మీకోసం.

**బుడాపెస్ట్ కేఫేలో చిక్ అండ్ గ్లామరస్ లుక్:**

ప్రస్తుతం వెకేషన్ మూడ్‌లో ఉన్న పూజా హెగ్డే, బుడాపెస్ట్‌లోని ఒక వినూత్నమైన కేఫేలో ఈ సరదా ఫొటోషూట్ చేశారు. గోడల నిండా చేతిరాత నోట్లు, నేలపై ఎండుగడ్డి చల్లి ఉన్న క్రియేటివ్ కేఫేలో ఒక కలప స్టూల్‌పై కూర్చుని ఆమె క్యూట్‌గా ఫోజులిచ్చారు. "పుట్ ద పెస్ట్ ఇన్ బుడాపెస్ట్" అని తన ఫొటోలకు ఇచ్చిన సరదా క్యాప్షన్ నెటిజన్లను భలే ఆకట్టుకుంటోంది.

**యెల్లో అవుట్‌ఫిట్ అట్రాక్షన్:**

ఈ ఫొటోషూట్‌లో పూజా హెగ్డే ధరించిన యెల్లో కలర్ ఫిట్టెడ్ మినీ డ్రెస్ ఆమె అందాన్ని మరింత పెంచింది. డీప్ వి-నెక్‌లైన్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్‌కు తోడు ఓవర్ సైజ్డ్ క్రీమ్ షేడ్ సన్ గ్లాసెస్, కలర్‌ఫుల్ ప్యాటర్న్ వేస్ట్ బ్యాగ్ మరియు హైహీల్డ్ మెటాలిక్ ప్లాట్‌ఫార్మ్ శాండల్స్‌ను మ్యాచ్ చేశారు. ఇక తన పక్కనే కలర్‌ఫుల్ బ్యాగ్ ఉంచి, ఒక చేతితో జుట్టును సరిచేసుకుంటూ ఆమె ఇచ్చిన క్యూట్ స్మైల్ నెటిజన్లను ఫిదా చేస్తోంది.

**తొలి అడుగు నుంచి సౌత్, నార్త్ పాన్ ఇండియా రేంజ్:**

'ముగమూడి' అనే తమిళ సూపర్ హీరో చిత్రంతో వెండితెరకు పరిచయమైన పూజా, తెలుగులో 'ఒక లైలా కోసం', 'ముకుంద' చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'మొహెంజోదారో'తో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. 'దువ్వాడ జగన్నాథమ్', 'మహర్షి', 'అల వైకుంఠపురములో', 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' వంటి వరుస హిట్‌లతో టాలీవుడ్‌లో అగ్ర నటిగా నిలిచారు. ఇక విజయ్ సరసన 'బీస్ట్', ప్రభాస్ సరసన 'రాధే శ్యామ్' వంటి భారీ చిత్రాల్లోనూ మెరిసారు.

**చేతినిండా క్రేజీ ప్రాజెక్ట్‌లు:**

ఇటీవలే హిందీ థ్రిల్లర్ 'దేవా', సూర్యతో కలిసి 'రెట్రో', అలాగే 'కూలీ' సినిమాలో ప్రత్యేక పాత్రలో మెరిసిన పూజా హెగ్డే, నటించి అలరించారు. ఇక ఇటీవల వరుణ్ ధావన్‌తో కలిసి 'హై జవానీ తో ఇష్క్ హోనా హై', విజయ్ కాంబినేషన్‌లో 'జన నాయగన్', మూవీస్ తో ప్రేక్షకుల ను పలకరించారు. ఇక దుల్కర్ సల్మాన్‌తో 'శ్రీ శ్రీ' అనే తెలుగు రోమాంటిక్ డ్రామా మరియు 'కాంచన 4' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు.కేవలం సినిమాలతోనే కాకుండా సోషల్ మీడియాలో తన స్టైలిష్ ఫొటోషూట్‌లతో నిత్యం ట్రెండింగ్‌లో ఉండటం పూజా హెగ్డే ప్రత్యేకత. పాన్ ఇండియా స్థాయిలో వరుస సినిమాలతో అలరిస్తూనే, ఇలాంటి గ్లామరస్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్ ఇస్తున్న ఈ బుట్టబొమ్మ రాబోయే చిత్రాలతో మరింత ఘనవిజయాలు సాధించాలని కోరుకుందాం.



**పీచ్ రంగు ఆర్గాంజా చీరలో అద్భుతమైన అందంతో ఆమ్నా షరీఫ్; కాలాతీతమైన సాంప్రదా య హుందాతనాన్ని చాటుతున్న ఈ సుందరమైన చిత్రం.**

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965